వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 30, జూన్ 2026 16 పేజీలు

# వరంగల్ సీపీగా శ్వేతా రెడ్డి...



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో. ప్రభాత వార్త : వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఎన్. స్వేతా రెడ్డి నియామకం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తాజా ఐపీఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా ఎన్. స్వేతా రెడ్డిను వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నియమించింది.

2లో




భూపాలపల్లి , ప్రభాతవార్త: దేశంలోనే రెండో అతిపెద్ద ప్రభుత్వ బొగ్గు సంస్థగా పేరొందిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) గత రెండేళ్లుగా వరుస వివాదాలు, అవినీతి ఆరోపణలు, విచారణల డిమాండ్లతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. బొగ్గు నిల్వల లెక్కల్లో వ్యత్యాసాలు, ఓవర్‌బర్డెన్ (ఓబీ) టెండర్ల కేటాయింపులు, సోలార్ ప్రాజెక్టుల ఖర్చులు, మెడికల్ బోర్డు అక్రమాలు, డీజిల్, పేలుడు పదార్థాల కొనుగోళ్ల వరకు అనేక అంశాలపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాలు సీబీఐ, న్యాయ విచారణలు కోరుతుండగా, యాజమాన్యం మాత్రం అన్ని వ్యవహారాల్లో నిబంధనల మేరకే వ్యవహరించామని చెబుతోంది. అయితే వరుసగా బయటపడుతున్న ఆరోపణలు సంస్థ ప్రతిష్ఠను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

2లో

# ఇబ్రహీంపల్లిలో ఘోరం...!

## అనుమానమే ప్రాణం తీసిందా..?

## భార్యను మెడపై నరికి దారుణంగా హత్య చేసిన భర్త...!

కాటారం, జూన్ 29, ప్రభాతవార్త కుటుంబ కలహాలు, అక్రమ సంబంధం అనే అనుమానంతో ఓ భర్త తన భార్యను పదునైన ఆయుధంతో మెడపై నరికి దారుణంగా హత్య చేసిన ఘోర ఉదంతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ఇబ్రహీంపల్లి గ్రామంలో వెలుగుచూసింది. బాధితురాలి తండ్రి పోచమల్లు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర లోని సిరోంచ, రాజీవ్ నగర్‌కు చెందిన వ్యవసాయదారుడు పోచమల్లు పెద్ద కుమార్తె రాజమణి అలియాస్ రజితకు ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన మంథెన సత్యం)తో 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి రవళి, మాన్విత్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు.





2లో

## రాహుల్ పార్ట్ టైమ్ పొలిటీషియన్... బీజేపీ బూత్ అధ్యక్షుల సమావేశంలో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్

తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ బీజేపీ ప్రభుత్వం వస్తుంది అని, రాహుల్ పార్ట్ టైమ్ పొలిటీషియన్ అని బీజేపీ బూత్ అధ్యక్షుల సమావేశంలో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ అన్నారు. బూత్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉంది తెలంగాణ ఈరోజు రాష్ట్రంగా ఉందటే సర్దార్ వల్లభాయి పటేల్ కృషి అని, ప్రజల ఉత్సాహం చూస్తుంటే 2028లో తెలంగాణ బీజేపీ అధికారం ఖాయం అన్నారు తెలంగాణ ఏర్పాటుకు ఎటువంటి లాభపేక్ష లేకుండా బిజెపి సహకరించింది.

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో; ప్రభాత వార్త



2లో

# తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్..

# వివాదాల సుడిగుండంలో సింగరేణి

**బొగ్గు నిల్వలపై భారీ ఆరోపణలు**

**టెండర్ల కేటాయింపుల్లో కోట్ల రూపాయల ప్రశ్నలు**

**మెడికల్ బోర్డు అక్రమాలతో దెబ్బతిన్న ప్రతిష్ఠ**

**విచారణల డిమాండ్లతో రాజకీయంగా వేడెక్కిన సంస్థ**

**భూపాలపల్లి, ప్రభాతవార్త:** దేశంలోనే రెండో అతిపెద్ద ప్రభుత్వ బొగ్గు సంస్థగా పేరొందిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) గత రెండేళ్లుగా వరుస వివాదాలు, అవినీతి ఆరోపణలు, విచారణల డిమాండ్లతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. బొగ్గు నిల్వల లెక్కల్లో వ్యత్యాసాలు, ఓవర్‌బర్డెన్ (ఓబీ) టెండర్ల కేటాయింపులు, సోలార్ ప్రాజెక్టుల ఖర్చులు, మెడికల్ బోర్డు అక్రమాలు, డీజిల్, పేలుడు పదార్థాల కొనుగోళ్ల వరకు అనేక అంశాలపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాలు సీబీఐ, న్యాయ విచారణలు కోరుతుండగా, యాజమాన్యం మాత్రం అన్ని వ్యవహారాల్లో నిబంధనల మేరకే వ్యవహరించామని చెబుతోంది. అయితే వరుసగా బయటపడుతున్న ఆరోపణలు సంస్థ ప్రతిష్ఠను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**బొగ్గు నిల్వలపై భారీ ఆరోపణలు**

ఇటీవల అత్యంత సంచలనంగా మారిన అంశం రూ.1,600 కోట్ల విలువైన సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు నిల్వల వివాదం. సంస్థ రికార్డుల్లో ఉన్నట్లు చూపించిన బొగ్గు భౌతికంగా అందుబాటులో లేదని ప్రతిపక్షాలు ఆరోపించాయి. 202425 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాలు సాధించినట్లు చూపించేందుకు లెక్కల్లో మార్పులు చేశారని విమర్శలు వచ్చాయి. ఈ వ్యవహారం రాజకీయంగా పెద్ద దుమారమే రేపింది. కేంద్ర బొగ్గు శాఖ దృష్టికి కూడా విషయం చేరడంతో ఉన్నతస్థాయి విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం. ఈ వివాదం సింగరేణి విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తింది.

**టెండర్లలో పారదర్శకతపై సందేహాలు**

ఓబీ తొలగింపు పనులు, గనుల అభివృద్ధి, సోలార్, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల టెండర్ల కేటాయింపుల్లో కూడా భారీ అవకతవకలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. గతంలో అమలులో ఉన్న టెండర్ విధానాన్ని మార్చి, కొందరు కాంట్రాక్టర్లకు అనుకూలంగా నిబంధనలు రూపొందించారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. పోటీ ధరలను పక్కనబెట్టి అధిక రేట్లతో పనులు అప్పగించడం వల్ల సంస్థపై వందల కోట్ల రూపాయల అదనపు భారం పడిందని విమర్శించాయి. రామగుండం, జైపూర్ ప్రాంతాల్లో చేపట్టిన సోలార్ ప్రాజెక్టుల ఖర్చులు కూడా జాతీయ సగటుతో పోలిస్తే అధికంగా ఉన్నాయని పేర్కొంటూ పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశాయి. ఈ ఆరోపణలు సంస్థలో టెండర్ ప్రక్రియ పారదర్శకతపై అనుమానాలు పెంచుతున్నాయి.



**మెడికల్ బోర్డు అక్రమాలతో కలకలం**

సింగరేణి కారుణ్య నియామకాల వ్యవస్థలో బయటపడిన మెడికల్ బోర్డు అక్రమాలు సంస్థ ప్రతిష్ఠకు మరో పెద్ద దెబ్బగా మారాయి. విధుల్లో కొనసాగగలిగే ఉద్యోగులను కూడా డబ్బులు తీసుకుని ఖీలన్‌ఫిట్‌గా ప్రకటించి, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించినట్లు ఆరోపణలు రావడంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో కొంతమంది వైద్యులు, అధికారులు అరెస్టు కావడం సంచలనంగా మారింది. ఉద్యోగాల కోసం అమలు చేస్తున్న కారుణ్య నియామకాల వ్యవస్థలో అవినీతి చోటుచేసుకోవడం కార్మికుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

**కొనుగోళ్లు, రాజకీయ విమర్శలతో ఒత్తిడి**

డీజిల్ కొనుగోలు విధానంలో మార్పులు చేసి సంస్థపై అదనపు పన్ను భారం మోపారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇండియన్ ఆయిల్ నుంచి నేరుగా కొనుగోలు చేసే విధానాన్ని మార్చడం వల్ల సంస్థకు ఆర్థిక నష్టం జరిగిందని విమర్శలు వచ్చాయి. అదే విధంగా పేలుడు పదార్థాలను మార్కెట్ ధరల కంటే అధిక ధరలకు కొనుగోలు చేశారన్న ఆరోపణలు కూడా రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ వ్యవహారాలపై అంతర్గత, స్వతంత్ర విచారణలు జరపాలని డిమాండ్లు కొనసాగుతున్నాయి. ఒకవైపు సంస్థలో ఆర్‌ఎఫ్ఐడీ, జీపీఎస్ వంటి ఆధునిక పర్యవేక్షణ వ్యవస్థలు అమలులో ఉన్నాయని యాజమాన్యం చెబుతున్నప్పటికీ, మరోవైపు వరుస ఆరోపణలు, విచారణల డిమాండ్లు సింగరేణి పాలన, ఆర్థిక నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.సింగరేణి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన సంస్థ. అలాంటి సంస్థపై వరుసగా అవినీతి ఆరోపణలు, పరిపాలనా లోపాల విమర్శలు రావడం కార్మికుల్లో, ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ఆరోపణలపై నిష్పాక్షిక, పారదర్శక విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే సంస్థ ప్రతిష్ఠ పునరుద్ధరించబడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# ఇబ్రహీంపల్లిలో ఘోరం...!

**అనుమానమే ప్రాణం తీసిందా..?**

**భార్యను మెడపై నరికి దారుణంగా హత్య చేసిన భర్త...!**

**కాటారం, జూన్ 29, ప్రభాతవార్త** కుటుంబ కలహాలు, అక్రమ సంబంధం అనే అనుమానంతో ఓ భర్త తన భార్యను పదునైన ఆయుధంతో మెడపై నరికి దారుణంగా హత్య చేసిన ఘోర ఉదంతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ఇబ్రహీంపల్లి గ్రామంలో వెలుగుచూసింది. బాధితురాలి తండ్రి పోచమల్లు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర లోని సిరోంచ, రాజీవ్ నగర్‌కు చెందిన వ్యవసాయదారుడు పోచమల్లు పెద్ద కుమార్తె రాజమణి అలియాస్ రజితకు ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన మంథెన సత్యం)తో 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి రవళి, మాన్విత్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, పెళ్లయిన నాటి నుండి దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. గత నెలలో పుట్టింటికి వచ్చిన రజిత.. తన భర్త సత్యం తనపై అక్రమ సంబంధం అంటగడుతూ తీవ్రంగా వేధిస్తున్నాడని తండ్రి ఎదుట ఆవేదన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో రజిత కుమార్తె రవళి తన తాత పోచమల్లుకు ఫోన్ చేసి సమాచారం అందించింది. ఆదివారం రాత్రి తామంతా పడుకున్నాక, తెల్లవారుజామున లేచి చూసేసరికి అమ్మ రక్తం మడుగులో పడి ఉందని, మెడపై పదునైన ఆయుధంతో నరికిన గాయం ఉందని ఏడుస్తూ చెప్పింది. అలాగే తండ్రి సత్యం ఇంట్లో కనిపించడం లేదని తెలిపింది. సమాచారం అందుకున్న వెంటనే తండ్రి పోచమల్లు తన కుమారుడు మహేష్‌తో కలిసి ఉదయం 5 గంటలకల్లా ఇబ్రహీంపల్లికి చేరుకున్నారు. అక్కడ రజిత శవమై పడి ఉండటాన్ని గమనించి, స్థానిక సర్పంచ్ దబ్బేట సరోజన రాజేష్ సహాయంతో ప్రైవేట్ అంబులెన్స్‌లో భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించారు. కాగా, ఆమె అప్పటికే మృతి చెందినట్లు డ్యూటీ డాక్టర్ నిర్ధారించినట్లు వెల్లడించారు. తన కుమార్తె రజితను ఆమె భర్త మంథెన సత్యమే తీవ్రమైన అనుమానంతో పదునైన ఆయుధంతో నరికి చంపాడని మృతురాలి తండ్రి పోచమల్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్....

**రాహుల్ పార్ట్ టైమ్ పొలిటీషియన్...**

**బీజేపీ బూత్ అధ్యక్షుల సమావేశంలో**

**జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్**

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో; జూన్ 29. (ప్రభాత వార్త).** తెలంగాణ లో డబుల్ ఇంజన్ సర్కార్ బీజేపీ ప్రభుత్వం వస్తుంది అని, రాహుల్ పార్ట్ టైమ్ పొలిటీషియన్ అని బీజేపీ బూత్ అధ్యక్షుల సమావేశంలో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ అన్నారు. బూత్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉంది తెలంగాణ ఈరోజు రాష్ట్రంగా ఉందటే సర్దార్ వల్లభాయి పటేల్ కృషి అని, ప్రజల ఉత్సాహం చూస్తుంటే 2028లో తెలంగాణ బీజేపీ అధికారం ఖాయం అన్నారు తెలంగాణ ఏర్పాటుకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా బిజెపి సహకరించింది. మేం ప్రతిపక్షంలో ఉంటే ప్రజల కోసం పోరాడుతాం మేము అధికారంలో ఉంటే ప్రజల కోసం పనిచేస్తాం ప్రతి ఇంటికి బీజేపీ నీ తీసుకెళ్లడమే మీ ముందున్న ప్రధాన కర్తవ్యం బీజేపీ ప్రతి కార్యకర్త ఫుల్ టైమ్ పొలిటిషన్ గత బిఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు చూసాం వాళ్ళు కేవలం కుటుంబం కోసమే పనిచేశారు... ప్రజల కోసం పనిచేయలేదు అందుకే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారు హామీలు ఇవ్వడం, మర్చిపోవడం కాంగ్రెస్ నినాదంగా మారింది హామీలు ఇవ్వడము మర్చిపోవడంను ఈ మూడేళ్ళు చూసాం కేంద్రప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఇంటికి చేర్చాలి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి ఏ టి ఎం గా మారింది అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు బిజెపి శ్రేణులు చెప్పాలి కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై బీజేపీ కార్యకర్తలు పోరాటం చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడితే డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందిమాజీ ప్రధాని పీవీకి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవం ఇవ్వలేదు.. ఆయన అవమానించింది కాంగ్రెస్ పీవీని అవమానిస్తే... బీజేపీ భారతరత్న ఇచ్చి గౌరవించిందికరోనా టైంలో 80 కోట్లమందిని రక్షించిన ఘనత ప్రధానమంత్రి మోడీది. ఉగ్రవాదులు చొరబాడకుండా సర్జికల్ స్ట్రైక్ రూపంలో బీజేపీ ప్రభుత్వం పనిచేసింది దేశాన్ని సురక్షితంగా ఉంచడంలో బిజెపి కృషిచేసినది. కాంగ్రెస్ డి ఎన్ ఏ లోనే అవినీతి ఉంది మత ఆధారంగా రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది... దాన్ని మేము ఒప్పుకోం కాజీపేట కోచ్ ఫ్యాక్టరీతో స్థానికులకు ఉద్యోగ వకాశాలు వస్తున్నాయి గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కవలం జెండా ఎగరాలి 2028లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు జీ డబ్లూ ఎం సి ఎన్నికలు సెమీఫైనల్స్ వికసిత్ వరంగల్... వికసిత్ తెలంగాణ మన నినాదం అభ్యర్థుల గురించి ఆలోచించకండి.. బిజెపి జెండాను పట్టే అభ్యర్థులనే గెలిపించండి అని అన్నారు. భారతదేశంలో ఇప్పుడు కమలం వికసిస్తుంది





# వరంగల్ సీపీగా శ్వేతా రెడ్డి...

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో. జూన్ 29. ప్రభాత వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఎన్. శ్వేతా రెడ్డి నియామకం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తాజా ఐపీఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా ఎన్. శ్వేతా రెడ్డిను వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నియమించింది. తెలంగాణ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారిణి అయిన శ్వేతా రెడ్డి పోలీస్ శాఖలో పలు కీలక బాధ్యతలు నిర్వహిస్తూ సమర్థవంతమైన పరిపాలనతో గుర్తింపు పొందారు. గతంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఎస్పీ, డీసీపీ హోదాల్లో సేవలందించిన ఆమె, మహిళల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో ప్రత్యేక దృష్టి పెట్టే అధికారిగా పేరుగాంచారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ విధానాన్ని అమలు చేయడంలోనూ మంచి గుర్తింపు సంపాదించారు. ఆమె నియామకంతో వరంగల్ కమిషనరేట్‌లో కొత్త నాయకత్వంపై ఆసక్తి నెలకొంది. 10 ఏళ్లలో 9 పోస్టింగులు 2012 బ్యాచ్ ఐపీఎస్ అధికారి ఎన్. శ్వేత రెడ్డి పదేళ్లో 9 పోస్టింగులు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శ్వేత బ్యాచిలర్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ పూర్తి చేసి, 2012 యూపిపిఎస్సీ ద్వారా ఐపీఎస్ సెలెక్టు అయ్యారు. 2016లో ఎస్పీ కామారెడ్డి, 2020లో కామారెడ్డి, 2021లో సీపీ సిద్దిపేట. 2023లో డీసీపీ హైదరాబాద్ , 2023లో సీపీ సిద్దిపేట, 2024లో డీసీసీ డీడీ హైదరాబాద్, 2025లో డీసీపీ డీడీ, 2026లో జాయింట్ సీపీ, నార్త్ జోన్ హైదరాబాద్ సీటీగా చేసిన అనంతరం వరంగల్ సీపీగా బదిలీ జరిగింది.



# త్వరలోనే ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్, పిఆర్సి సాధిస్తాం



నల్లబెల్లి, జూన్ 29, ప్రభాతవార్త

త్వరలోనే ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్, పి ఆర్ సి సాధిస్తామని పి ఆర్ టి యు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్ పేర్కొన్నారు. 2026 సంవత్సరం పి ఆర్ టి యు టీఎస్ నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదులో భాగంగా నల్లబెల్లి ప్రాథమిక ఉన్నతపాఠశాల, కేజీబీవీ ,ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కిరెడ్డి మహేందర్ మాట్లాడుతూ... ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి సహకారంతో ఉపాధ్యాయులకు త్వరలోనే సర్వీసు రూల్స్ సాధించడం జరుగుతుందని, జూలై 15 వరకు అందరికీ ఆమోదయోగ్యమైన హెల్త్ కార్డులు సాధిస్తామని, రానున్న3 నెలల్లో ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి సాధించుటకు పిఆర్టియు టీఎస్ శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని, కేజీబీవీ ఉపాధ్యాయులకు, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇస్తామని అన్నారు. ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ రానున్న 3 నెలల్లో ప్రతినెల 2000 కోట్ల ద్వారా పెండింగ్ బిల్లుల పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్టియు నల్లబెల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉడుత రాజేందర్ బానోతు కృష్ణ, రాష్ట్ర బాధ్యులు డి శ్రీధర్ బాబు, రవీందర్, లాక్య నాయక్, హరిచంద్ర ఉపాధ్యాయులు రవికుమార్ ,సిఆర్పి రవి తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీత రమేష్‌కు సన్మానం



నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల దళిత రత్న అవార్డును అందించిన అంకేశ్వరపు రమేష్‌ను ఆర్‌పిఐ (బొజ్జాతారకం) పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గ్రామ గ్రామాన వ్యాప్తి చేస్తూ అట్టడుగు వర్గాల ప్రజలకు అండగా నిలపడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు అందిస్తూ భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ అన్ని వర్గాల ప్రజలను విద్యారంగంలో ఆర్థిక రంగంలో ముందుకు పోయే విధంగా వాళ్లని ప్రోత్సహిస్తూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న అంకేశ్వర రమేష్ సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు అందించిన సందర్భంగా వారిని సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేట నుండి అరుణాచలం ప్రత్యేక యాత్ర బస్సు

నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండిప్రత్యేక టూర్ ప్యాకేజీ లో భాగంగా జూలై 03వ తేదీన అరుణాచలం యాత్ర36సీట్లు గల సూపర్ లగ్జరి బస్సు సాయంత్రం 04గంటలకు బయలుదేరి కాణిపాకం, తమిళనాడు లో వెల్లూరు గోల్డెన్ టెంపుల్, కాంచిపురం, అరుణాచలం గిరి ప్రదక్షణ తిరుగు ప్రయాణం లో విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం చేసుకుని 07వ తేదీన సాయంత్రం నర్సంపేట డిపో కి చేరుకుంటుందని డిపో మేనేజర్ సరస్వతి ఒక ప్రకటనలో తెలియజేసారు. సీట్స్ బుకింగ్ కొరకు 9704644543, 9989038476 ని సంప్రదించాలన్నారు.

# సభకు తరలిన బిజెపి నాయకులు.



..నర్మెట, జూన్ 29 ప్రభాతవార్త :

హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తలపెట్టిన విజయ సంకల్ప సమ్మేళన సభకు నార్మల్ మండలస్థాయి నాయకులు సోమవారం తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మండల ఉపాధ్యక్షుడు రాజబోయిన జహంగీర్, అనిల్ కుమార్, మెతుకు సిద్దులు, కుర్ర నరేష్, చెవుల రాజు, జంగిడి నాగేశ్వర్, పాతనారాయణరెడ్డి, లంక కృష్ణమూర్తి, గంగం గాల్ రెడ్డి, బైకాన్ రంజిత్, నక్క సంపత్, పెండ్లి శివ శేఖర్, సాంబరాజు, చల్లంశంకర్, ఆకునూరి సదాచారి, రాకేష్, యాదగిరి, తదితరులు తరలివెళ్లారు.

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి



దుగ్గొండి, జూన్ 29, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు సోమవారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కారు పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, ప్రభుత్వం అందిస్తుందన్నారు. పాఠ్యపుస్తకాలు, దుస్తులు, ఉపకార వేతనం అందిస్తుందన్నారు. పది వార్షిక పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత శాతం సాధించారన్నారు. ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు దీటుగా పనిచేస్తారన్నారు. డిజిటల్ తరగతులతో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తారన్నారు. విద్యార్థుల స్థాయికి వెళ్లి పాఠాలను బోధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జుమ్మిలాల్, సునిత, సంధ్యారాణి, ఎస్‌కె అహ్మద్, మహేష్, పీడీ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బాల్య మిత్రుల ఆర్థిక సహాయం



నల్లబెల్లి, జూన్ 29, ప్రభాతవార్త

ఓ స్నేహితుడు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబానికి మేము అండగా ఉన్నామంటూ బాల్య స్నేహితులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని అందజేసిన సంఘటన మండలంలోని ముచింపుల గ్రామంలో చోటుచేసుకుంది. ముచ్చింపుల గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆ కుటుంబాన్ని మృతుడి బాల్య స్నేహితులు (199293 పదవ తరగతి బ్యాచ్) పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి చిత్రపటం ముందు శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తోటి మిత్రుడు మృతి చెందడం బాధాకరమని ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చి ధైర్యాన్ని నింపారు,ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు బాల్యమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



బచ్చన్నపేట, జూన్ 29 ప్రభాతవార్త

:బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామంలో డీసీసీ బ్యాంకు, చేర్యాల శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బల్లా రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాకారులు మ్యాజిక్ షో ద్వారా పొదుపు ప్రాముఖ్యత, ప్రధానమంత్రి బీమా పథకాలు, బ్యాంకుల ద్వారా లభించే వివిధ రుణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సంపత్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ఎల్లయ్య, సూపర్‌వైజర్ మహేష్, పీఏసీఎస్ కార్యదర్శి బలస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వివో అంగన్వాడి భవనాలకు భూమి పూజ



నర్మెట, జూన్ 29 ప్రభాతవార్త :

నర్మెట మండలంలోని ఇప్పలగడ్డ గ్రామ సర్పంచ్ ధరావత్ రాజమణి ఆధ్వర్యంలో సోమవారం వివో అంగన్వాడి భవనాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి ఇట్టబోయిన సురేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యులు శ్రీనివాస్, బానోత్ మంజుల బలరాం, బానోత్ కుమార్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇట్టబోయిన కనకరాజు, ఉపాధ్యక్షుడు ఇట్టబోయిన ప్రతాప్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శృతి, సీసీ శ్రీనివాస్, అధ్యక్షురాలు రజిత, అంగన్వాడి టీచర్ శైలజ, స్థలదాత బండి వెంకన్న, ఉప్పలయ్య, సిద్దులు, కనకరాజు, బాలు, మధు, సరిత, రాజు, ప్రశాంత్ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ వారోత్సవాలు ప్రారంభం..

## సహకార జెండా ఆవిష్కరించిన సీఈవో బాలస్వామి

బచ్చన్నపేట, జూన్ 29 ప్రభాతవార్త :

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పిఎసిఎస్) వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సంఘం కార్యాలయ ఆవరణలో సీఈవో బాలస్వామి సహకార జెండాను ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార



సంఘాలు రైతుల అభ్యున్నతికి, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కీలకంగా నిలుస్తున్నాయన్నారు. రైతులకు నాణ్యమైన సేవలు అందించడం, సహకార స్ఫూర్తిని మరింత బలోపేతం చేయడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సిబ్బంది మాసపేట నరేందర్ రెడ్డి, దయ్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. వారోత్సవాల సందర్భంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సంఘం అధికారులు తెలిపారు.

### మిషన్ భగీరథ పంపు హౌస్‌ను పరిశీలించిన

# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు

**వర్షాకాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలి**

**అధికారులకు సూచనలు చేసిన సర్పంచ్**

మహా ముత్తారం, జూన్ 29, ప్రభాతవార్త



మహాముత్తారం గ్రామపంచాయతీ పరిధిలోని కోనంపేట గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ పంపు హౌస్‌ను సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు సోమవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన పంపు హౌస్ పనితీరును, నీటి సరఫరా విధానాన్ని పరిశీలించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున పంపు హౌస్ పరిసరాల్లోకి, అలాగే నీటి నిల్వ కేంద్రాల్లోకి వర్షపు నీరు చేరకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి తాగునీటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. ప్రతిరోజూ మండల ప్రజలకు స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీటిని నిరంతరాయంగా సరఫరా చేయాలని, ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉప సర్పంచ్ రామినేని పూజిత కృష్ణంరాజు, సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మార్క బాపు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం...ఆరు నెలలుగా చీకట్లోనే మేడిపల్లి గ్రామం...!

**సర్పంచ్ వినతులను బేఖాతరు చేస్తున్న టీజీఎన్పీడీసీఎల్ అధికారులు...**

**ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్ల జాయింట్లు, ట్రాన్స్‌ఫార్మర్ ఓపెన్ బాక్స్**

కాటారం, జూన్ 29, ప్రభాతవార్త



మండల పరిధిలోని మేడిపల్లి గ్రామ పంచాయతీలో గత ఆరు నెలలుగా వీధి దీపాలు వెలగకపోవడంతో గ్రామం పూర్తిగా చీకట్మయంగా మారింది. కొత్తగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి గ్రామంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని టీజీఎన్పీడీసీఎల్ ఏఈ, ఏడీఈ, డీఈ తదితర ఉన్నతాధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని సర్పంచ్ గడవేన పవిత్ర దేవేందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు మండల సర్వసభ్య సమావేశంలో కూడా ఈ తీవ్రమైన సమస్యపై నిలదీసినప్పటికీ, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ నిధులతో వీధి దీపాలను అమర్చినప్పటికీ, కేవలం నాలుగు రోజులకే అవి షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోతున్నాయి. విద్యుత్ లైన్లలోని సాంకేతిక లోపాలు, లూజ్ కాంటాక్ట్ సమస్యల వల్లే ఇలా జరుగుతోందని తెలిసినా విద్యుత్ శాఖ సిబ్బంది పట్టించుకోవడం లేదన్నారు. సుమారు 10కి పైగా చోట్ల మెయిన్ లైన్ వైర్లు తెగిపోయి, ప్రమాదకరమైన రీతిలో జాయింట్లు వేసి ఉన్నాయన్నారు. ఈ జాయింట్ల వద్ద తరచూ మంటలు లేస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు. గ్రామ పరిధిలోని బస్వాపూర్‌లో గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కవచం లేదు. వైర్లు, ఫ్యూజులు అన్నీ ప్రమాదకరంగా బయటికే కనిపిస్తున్నాయన్నారు. గతంలో సర్పంచ్ బంధువు, గ్రామ పంచాయతీ సిబ్బందిగా పనిచేస్తున్న వ్యక్తి ఇక్కడే సెంటర్ ఫ్యూజ్ వేస్తుండగా ఓపెన్ వైర్ల వల్ల విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించారని పేర్కొన్నారు. ఇంతటి ఘోర ప్రమాదం జరిగి ఒకరు ప్రాణాలు కోల్పోయినా, విద్యుత్ అధికారుల్లో మాత్రం చలనం రాలేదన్నారు. ఇప్పటికీ ఆ ట్రాన్స్‌ఫార్మర్ అలాగే ఓపెన్ గా ఉంచి నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వీధి దీపాల సమస్యలపై ప్రజలు నిత్యం పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరుగుతూ సర్పంచ్‌ను నిలదీస్తున్నారని, గ్రామంలో వోల్టేజ్ సమస్య వల్ల బల్బులు చిన్నగా వెలగడం, వైర్లు అంటుకుని మంటలు రావడం నిత్యకృత్యంగా మారిందన్నారు. చిన్న పిల్లలు, పాదచారులు తిరిగే వీధుల్లో ఈ విద్యుత్ తీగలు ఎప్పుడు తెగిపడతాయోనని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఇప్పటికైనా టీజీఎన్పీడీసీఎల్ జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, మేడిపల్లి గ్రామ విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, ప్రాణనష్టం జరగకుండా కాపాడాలని గ్రామ ప్రజలు, సర్పంచ్ డిమాండ్ చేస్తున్నారు.

# చింతకానిలో వెలుగు జీవన జ్యోతి గ్రామ సంఘం భవన భూమి పూజ

**రూ. 10 లక్షల నిధుల మంజూరుకు ప్రపోజల్స్..**

**త్వరలోనే పనులు ప్రారంభం..!**

కాటారం, జూన్ 29, ప్రభాతవార్త




గ్రామ ప్రజల చిరకాల స్వప్నం, మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతమే లక్ష్యంగా చింతకాని గ్రామ ఆవరణలో వెలుగు జీవన జ్యోతి గ్రామ సంఘం భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు మహిళా సంఘాల సభ్యుల సమక్షంలో శాస్త్రోక్తంగా కార్యక్రమం జరిగింది. ఈ భవన నిర్మాణాన్ని సర్వాంగ సుందరంగా, అన్ని వసతులతో నిర్మించేందుకు గాను రూ. 10 లక్షల రూపాయల నిధుల మంజూరు కొరకు ఉన్నతాధికారులకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నిధులకు సంబంధించిన శాంక్షన్ ఆర్డర్ రాగానే వెంటనే నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గ్రామంలో మహిళా సంఘాల సొంత భవన నిర్మాణానికి అడుగు పడటం పట్ల స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూమి పూజ కార్యక్రమంలో సర్పంచ్ రెవెల్లి పద్మ సమ్మయ్య, ఉప సర్పంచ్ కాటారపు రాకేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొసరి భాస్కర్, మాజీ సర్పంచ్ ఫిరోజ్ ఖాన్, వార్డు మెంబర్లు రవి, రాజా మొగిలి, రాజయ్య, లస్మయ, సతీశ్, లక్ష్మన్, ప్రశాంత్ లతో పాటు గ్రామస్తులు హరినాథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రామకృష్ణ, సత్యనారాయణ, కిరణ్, సంతోష్, రాజు, వెలుగు జీవన జ్యోతి గ్రామ సంఘం అధ్యక్షురాలు శ్రీవాణి, కార్యదర్శి చంద్రకళ, వి.ఓ.ఎ పద్మ, సి.సి బట్టి రతన్ సింగ్, ఎఫ్.ఎ నాగరాజు, గ్రూప్ సభ్యులు నాగేంద్ర, ముత్తమ్మ, రాజమ్మ మరియు ఎస్.హెచ్.జి మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




## ఐటీఐ అడ్మిషన్ల గడువు నేటితో ముగింపు

**కాటారం ఐటీఐ ప్రిన్సిపాల్ గైని శ్రీనివాస్**

**ప్రభుత్వ ఐటీఐ కాటారంలో అందుబాటులో ఏటీసీ కోర్సులు**

**ఇండస్ట్రీ 4.0 ప్రమాణాలతో శిక్షణకు సువర్ణావకాశం**

కాటారం, జూన్ 29, ప్రభాతవార్త

ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐటీఐలలో 2026 విద్యా సంవత్సరానికి గాను మొదటి దఫా అడ్మిషన్ల ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు నేటితో ముగుస్తుందని కాటారం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ గైని శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 2026 నుండి ప్రారంభం కానున్న ఎన్ సీ వీటీ ప్యాటన్ కింద వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్‌లలో శిక్షణ పొందడానికి అర్హులైన విద్యార్థి, విద్యార్థినుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కమిషనర్ డైరెక్టరేట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెనింగ్ (హైదరాబాద్) వారి ఉత్తర్వుల ప్రకారం ఈ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు రుసుము రూ. 100/ గా నిర్ణయించబడిందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఐటీఐ కాటారంలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ ట్రేడ్‌లతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ ) అందుబాటులో ఉందన్నారు. టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఇండస్ట్రీ 4.0 ప్రమాణాలకు అనుగుణంగా యువతకు అధిక ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఈ సరికొత్త అడ్వాన్స్‌డ్ కోర్సులలో శిక్షణ అందించబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. యాక్టివ్‌లో ఉన్న మొబైల్ నంబర్ మరియు ఈమెయిల్ ఐడీ, ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన విద్యార్హత మార్కుల మెమో, స్టడీ సర్టిఫికేట్లు (బోనఫైడ్ పత్రాలు), కుల ధృవీకరణ పత్రం, దివ్యాంగుల సర్టిఫికేట్, ఇటీవలి పాస్‌పోర్ట్ సైజు ఫోటో మరియు అభ్యర్థి సంతకం కావాలన్నారు. ఆన్‌లైన్‌లో సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, జూలై 1వ తేదీ లోపు ఇది పూర్తి చేయబడుతుందని అధికారులు తెలిపారు. వెరిఫికేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన తర్వాత, ప్రస్తుతం వెబ్‌సైట్ లో పెండింగ్ అని చూపిస్తున్న అప్లికేషన్ స్టేటస్ అప్‌డేట్ చేయబడుతుందని ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ వివరించారు. అర్హులైన అభ్యర్థులు గడువు ముగిసేలోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు

**జెండాను ఆవిష్కరించిన సంఘ ఉపాధ్యక్షుడు దట్టేట స్వామి**

కాటారం, జూన్ 29, ప్రభాతవార్త

జాతీయ సహకార వారోత్సవాలను పురస్కరించుకొని పిఏసిఎస్ గారెపల్లి (కె) ఆధ్వర్యంలో సహకార పతాకాన్ని సంఘ ఉపాధ్యక్షులు దట్టేట స్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు పంతకాని తిరుమల సమ్మయ్య, సంఘ పాలకవర్గ సభ్యులు జక్కుల ఐలయ్య, ఐలి రాజబాబు, దండు రాజయ్య, బాసాని హిమాకర్, అయిత కృష్ణవేణి, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, నాయకులు, రైతులు పంతకాని సమ్మయ్య, తెప్పల దేవేందర్ రెడ్డి, కామిడి వెంకటరెడ్డి, చీమల సందీప్, కొట్టే ప్రభాకర్, కుమార్ యాదవ్, కొండ రాజమల్లు, చల్ల బుచ్చిరెడ్డి, సిద్ధం కృష్ణస్వామి, నీలారపు మధునయ్య, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అత్యుత్తమ ఫలితాలు -ప్రిన్సిపాల్ మల్లం నవీన్



**నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో ఏప్రిల్/మే 2026 నెలలో నిర్వహించిన బిఏ, బి.కామ్, బి.ఎస్.సి (లైఫ్ సైన్సెస్), బి.ఎస్.సి (ఫిజికల్ సైన్సెస్) రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ పరీక్షలఫలితాలు కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామ్ చంద్రం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల విడుదల చేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్‌ని, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ కమలాకర్‌ని అటానమస్ సెమిస్టర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించినందుకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామ్ చంద్రమ్ అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ మల్లం నవీన్ ఫలితాల వివరాలు తెలిపారు. బి.ఎస్.సి(లైఫ్ సైన్స్)లో 87.04, బి.ఎస్.సి( ఫిజికల్ సైన్స్)లో 63.64, బి.ఏలో 100, బి. కామ్ లో 57.89 ఓవరాల్ గా 79.07 ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు పరీక్షల నియంత్రణాధికారి ఎస్.కమలాకర్, అదనపు పరీక్షల నియంత్రణాధికారులు డాక్టర్ జె.రాజీరు, స్టాఫ్ సెక్రెటరీ ఎంఎంకె రహీముద్దీన్ పాల్గొన్నారు.

## ఆర్డీవోను ఆశ్రయించిన పేరెంట్స్ అసోసియేషన్



**నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త**

ప్రైవేట్ స్కూళ్ళలో అనియంత్రిత ఫీజుల పెంపు, బుక్స్, స్టేషనరీల పెంపుపై నర్సంపేట లో పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ఫీజుల్లో తగ్గింపు చేయాలని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గత శనివారం ఏం.ఈ. ఓ ను పేరెంట్స్ కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఏం.ఈ. ఓ కొర్ర సారయ్య ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్య కమిటీతో సోమవారం మీటింగ్ ఏర్పాటు చేయిస్తానని హమీ ఇచ్చారు. ఈ క్రమంలో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం బాధ్యులు తాము మరోసారి అన్ని స్కూళ్లతో మీటింగ్ పెట్టుకుని మీటింగ్ తేదీ నిర్ణయిస్తామని చెప్పినట్లు ఏం.ఈ. ఓ తెలపడం ప్రైవేట్ స్కూళ్ళ పేరెంట్స్ ను కొంత అయోమయానికి గురి చేసింది. ఈ విషయాన్ని స్థానిక ఆర్డీవో ఉమారాణి దృష్టికి పేరెంట్స్ అసోసియేషన్ బాధ్యులు తీసుకెళ్లారు. చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ప్రైవేట్ స్కూళ్ళలో ఫీజుల పెంపులో పాఠశాలకు చెందిన పేరెంట్స్ కమిటీని భాగస్వాములను చేయాలని అందులో కోరారు. పాఠశాల నోటీసు బోర్డులో అధ్యాపకుల అర్హతలు , ఫీజుల వివరాలు ప్రదర్శించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడవని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. సానుకూలంగా స్పందించిన ఆర్డీవో వరంగల్ డీ.ఈ. ఓ కి గ్రీవెన్స్ లో అందజేసిన వినతి పత్రాన్ని ఫార్వర్డ్ చేశారు. కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్తానని తెలిపారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

**నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త**

పేకాట ఆడుతున్న కొంత మంది నిందితులను అరెస్టు చేసినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండలంలోని బానోజీపేట శివారులో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు అట్టి పేకాట స్థావరంపై దాడి చేసి 8 మంది వ్యక్తులను గుర్తించి 9550 నగదును పట్టుకున్నట్లు, పట్టుబడిన వారిలో బానోజీపేట నర్సునాయక్ తండ కి చెందిన అజ్మీరా సురేష్. అజ్మీరా బలరాం, అజ్మీరా రాజేష్, కట్ట తిరుపతి, అజ్మీరా దేవేందర్, భూపతి ప్రభాకర్ వైద్యుల జయపాల్ రెడ్డి, రాజేష్ కలరు. వీరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## విశ్వబ్రాహ్మణ న్యాయవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా రమేష్

**నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త**



సామాజిక న్యాయ వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా నర్సంపేట పట్టణానికి చెందిన కురుమిళ్ళ రమేష్ (మాటూరి)ను నియమించినట్లు సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు యాషబోయిన సాంబయ్య, విశ్వబ్రాహ్మణ సామాజిక న్యావేదిక రాష్ట్ర అధ్యక్షులు శృంగారపు భాస్కరాచారిలు సంయుక్తంగా ప్రకటించారు. కురుమళ్ళ రమేష్ (మాటూరి) గత 20 సంవత్సరాల నుండి విశ్వబ్రాహ్మణ సంఘాలతో పాటు సామాజిక సేవలు గుర్తించి ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ సామాజిక న్యాయవేదికకు అధ్యక్షులుగా నియమించడం జరిగిందని రమేష్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండ వరంగల్ ములుగు భూపాలపల్లి మహబూబాద్ జనగాం జిల్లాలలోని విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం విశ్వబ్రాహ్మణులకు సామాజిక న్యాయం జరిగేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వాలు ఏమాత్రం గుర్తించడం లేదని సమాజంలో విశ్వబ్రాహ్మణుల వృత్తికి ఎంతో గుర్తింపు ఉన్నప్పటికీ ప్రభుత్వాల నుండి ఎలాంటి ఆదరణ లేక పోవడంతో విశ్వబ్రాహ్మణులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విశ్వబ్రాహ్మణులను గుర్తించి వారికి ప్రత్యేకమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలని రమేష్ ప్రభుత్వాన్ని కోరారు.

## నేడు జరిగే రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయండి.జిల్లా కిసాన్ సెల్ ప్రధానకార్యదర్శి పెద్దినేని

**బయ్యారం,ప్రభాతవార్త,జూన్ 29.**



ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో నేడు జరగబోయే రైతు ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్న ఈ కార్యక్రమానికి రైతులు భారీగా తరలివచ్చి జయప్రదం చెయ్యాలని మహబూబాబాద్ జిల్లా కిసాన్ సెల్ ప్రధానకార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు రైతులను కోరారు. ఇంతటి చారిత్రాత్మక సభకు లక్షలాది మంది రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.రాష్ట్ర ప్రగతి,ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచి మహబూబాబాద్ జిల్లాలోని అన్ని మండలాల నుండి రైతులు పెద్దఎత్తున తరలి రావాలని పెద్దినేని వెంకటేశ్వరరావు రైతులకు పిలుపునిచ్చారు.

## భూపాలపల్లి అటవి శాఖ అధికారిగా కృష్ణ గౌడ

**భూపాలపల్లి, జూన్ 29, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ శాఖ అధికారిగా కృష్ణ గౌడ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం డీఎఫ్ఓ గా పని చేస్తున్న కృష్ణ గౌడ ను జయశంకర్ భూపాలపల్లి కి బదిలీ చేయడం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్న డి ఎఫ్ ఓ ను మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీ చేశారు.

## భక్తుల సౌకర్యార్థం చేతిపంపు ఏర్పాటు.



**చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త:**

మండలంలోని గిద్దె ముత్తారం గ్రామంలో ఉన్న మదునము పోచమ్మ తల్లి గుడి వద్ద సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్ చేతిపంపును ఏర్పాటు చేశారు. భక్తుల తాగునీటి సౌకర్యార్థం సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్ చేతి పంపు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైటీపీఎస్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేటీపీపీలో కొనసాగుతున్న నిరసన




**గణపురం,జూన్ 29,ప్రభాతవార్త,**

జెన్కో ఆధ్వర్యంలోని వైటీపీఎస్‌లో కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్,యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ విభాగాలను రూ 255 కోట్ల వ్యయంతో మూడు సంవత్సరాల పాటు ప్రైవేటీకరణకు అప్పగించే దిశగా టెండర్ ప్రక్రియ చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ టీజీపిఈ జెఏసి సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు సోమవారం 9వ రోజు కూడా మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ప్రధాన ద్వారం ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు, కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన,ఆందోళన కార్యక్రమం కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో కీలకమైన ఆపరేషన్ విభాగాలను ప్రైవేటీకరించడం వల్ల ఉద్యోగ భద్రత దెబ్బతినడమే కాకుండా, పనిభారం అసమానంగా పెరగడం,అనుభవజ్ఞులైన సిబ్బందిని పక్కన పెట్టడం, భద్రతా ప్రమాణాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.సిహెచ్ పి,ఏహెచ్ పి ప్రైవేటీకరణ టెండర్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా రంగ సంస్థలను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటీకరణ చర్యలు సంస్థ భవిష్యత్తుకు,కార్మికుల హక్కులకు విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది కేవలం ఒక ప్లాంట్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని,రాబోయే రోజుల్లో విద్యుత్ రంగంలో మరిన్ని విభాగాలను అవుట్‌సోర్సింగ్ లేదా ప్రైవేటీకరణ పేరుతో బలహీనపరిచే ప్రయత్నాలకు ఇది నాంది కావచ్చని హెచ్చరించారు.ఆందోళన వ్యక్తం చేశారు.యాజమాన్యం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో మరింత ఉధృతమైన ఆందోళనలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీపీఈఏ,టీఎస్ ఈఏఈఏ,1104 యూనియన్, 327 యూనియన్,1535 యూనియన్,ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఓసి ల అసోసియేషన్, డిప్లమా అసోసియేషన్ ల కార్మికులు, ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు

## వచ్చేనెల 24 వరకు వంద శాతం ప్యూరిఫికేషన్ చేయాలి.

**చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త:**

వచ్చేనెల 24 వరకు ఓటర్ లిస్టులో వంద శాతం వెరిఫికేషన్ చేయాలని తహసిల్దార్ వసంతరావు అధికారులను ఆదేశించారు. మండలంలోని 38 పోలింగ్ బూత్ లకు జిల్లా రెవిన్యూ డివిజన్ అధికారి స్పెషల్ ఆఫీసర్లను నియమించినట్లు చెప్పారు. సోమవారంనిర్వహించిన సమావేశంలో ఎనిమరేషన్ ఫామ్స్ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. సమాచారాన్ని తీసుకున్నానంతరం ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు . బూత్ లెవెల్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో జయశ్రీ, వెటర్నరీ వైద్యుడు అజయ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఎమ్మెల్యే

**గణపురం,జూన్ 29 ,ప్రభాతవార్త,**

గణపురం మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన ఆకుల సునంద రవి దంపతులు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణం పూర్తి చేసి సోమవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సునంద రవి దంపతులను శాలువాతో సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు గృహ వసతి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని ప్రారంభించారని మొదటి విడతలో గ్రామంలో 35 ఇండ్లను మంజూరు చేశామని, అర్హులైన నిరుపేద కుటుంబాలకు గృహవసతి కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. లబ్ధిదారులు ఆకుల సునంద రవి దంపతులు మాట్లాడుతూ ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం తమకు గృహవసతి కల్పించి సొంత ఇంటి కలను నెరవేర్చిందని సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూజారి రాజేందర్,వార్డు సభ్యులు మేద దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల రవి,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మిద్దాం

**జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.**

**డ్రగ్స్ దుష్ప్రభాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.**

**జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్.**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, జూన్ 29:** డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు బోర్కడే పిలుపునిచ్చారు. అంతర్జాతీయ డ్రగ్స్ మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు శాఖ,వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖల సంయుక్త ఆధ్వర్యంలో "మిషన్ పరివర్తన" వారోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి నుంచి కలెక్టరేట్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి ఈ.పీ. ప్రేమలత అధ్యక్షతన జరిగిన ఈ ర్యాలీని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జెండా ఊపి ప్రారం భించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొని డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన అవగాహన సభలో జిల్లా సంక్షేమ అధికారి ఈ.పీ. ప్రేమలత మాట్లాడుతూ, నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా వారం రోజులుగా "మిషన్ పరివర్తన" పేరిట నిర్వహించిన కార్యక్రమాల ద్వారా డ్రగ్స్ దుష్పరిణా మాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించామని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు బోర్కడే మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. సహచరుల ప్రభావంతో సిగరెట్లు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒకసారి డ్రగ్స్‌కు బానిసైతే బయటపడటం చాలా కష్టమని, అలాంటి వారిని కౌన్సెలింగ్ ద్వారా తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావచ్చని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైన వారిని గుర్తిస్తే టీజీఏఎన్‌బీ, నషా ముక్త్ భారత్ అభియాన్ అధికారులను సంప్రదించాలని సూచించారు.తెలంగాణను పూర్తిగా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ లక్ష్య సాధనలో యువత ముందుండి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ, ఈగల్ టీమ్ సీఐ, ములుగు సీఐ, ప్రజాప్రతినిధులు, నషా ముక్త్ భారత్ అభియాన్ కోఆర్డినేటర్ నాగేంద్ర, ఎఫ్‌ఆర్‌వో గణేష్, డీసీపీవో జె. ఓంకార్, డీహెచ్‌ఈడబ్ల్యూతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.**

**వరదలకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశాలు**

**ప్రాణ,ఆస్తి నష్టం నివారణకు అన్ని శాఖలు**

**సమన్వయంతో పనిచేయాలని సూచన.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్ 29:** వర్షాకాలంలో సంభవించే భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో భారీ వర్షాలు, వరదలు, విపత్తు నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లోని కుటుంబా లను ముందుగానే గుర్తించి వారికి మూడు నెలలకు సరిపడే రేషన్ బియ్యాన్ని జూలై నెలలోనే అందుబాటులో ఉంచాలని సూచించారు. ముంపు నకు గురయ్యే ఇళ్ల జాబితాను పంచాయతీ కార్యదర్శులు ముందు గానే సిద్ధం చేయాలని, గర్భిణులు, వృద్ధులు, ఇతర సున్నిత వర్గాలను గుర్తించి అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలు, లోలెవల్ కల్వర్టులు, వాగులు, గోదావరి పరివాహక ప్రాంతాలు, ప్రమాదకర మార్గాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. భారీ వర్షాల సమయంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తూ ప్రజలకు వెంటనే హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. పోలీసు, రెవెన్యూ, స్థానిక సంస్థల అధికారులు సమన్వయం తో పనిచేస్తూ నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో రాకపోకలను నియంత్రించాలని, ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరద ముప్పు ఏర్పడే ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసి తాగునీరు, ఆహారం, పారిశుద్ధం, వైద్య సేవలు, బ్లీచింగ్ పౌడర్, సున్నం, యాంటీ లార్వా మందులు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.డీడీఆర్ఎఫ్ బృందాలు మేడారం, ఏటూరునాగారం ప్రాంతాల్లో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, పడవలు, లైఫ్ జాకెట్లు, నైలాన్ తాళ్లు, ఇతర సహాయక సామగ్రిని అవసరమైన మండలాల్లో ముందుగానే నిల్వ చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ వర్షాకాలంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయి అధికారులు 24 గంటలూ అందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. సమాచార వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక కమ్యూనికేషన్ గ్రూపులు ఏర్పాటు చేయాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాన్ని సమర్థ వంతంగా అమలు చేయాలని ఆదేశించారు. జలపాతాలు ఉధృతంగా ప్రవహించే సమయంలో పర్యాటకులను అనుమతించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టొప్పో, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్ఓ రవికుమార్, డీఎస్పీ రవీందర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## బాలికలకు బాలసదనంలో ప్రవేశాలు

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్ 29:**

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని బాల సదనంలో 6 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల అర్హులైన బాలికల నుంచి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. తల్లిదండ్రులు ఇద్దరూ మరణించిన,తల్లి లేదా తండ్రి మరణించిన, నిర్లక్ష్యానికి గురైన, పోషణ సామర్థ్యం లేని నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలు,అలాగే రక్షణ, సంరక్షణ అవసరమైన బాలికలు ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. బాల సదనంలో ఉచిత వసతి, పోషకాహారం, విద్య, యూనిఫాములు, పాఠ్య పుస్తకాలు, విద్యా సామగ్రి,ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు, కౌన్సిలింగ్, మానసిక వికాస కార్యక్రమాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భద్రతతో కూడిన వాతావరణం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రవేశాలకు బాలిక ఆధార్ కార్డు, జనన ధృవపత్రం, ఆదాయ ధృవపత్రం, అవసరమైన వారికి తల్లిదండ్రుల మరణ ధృవపత్రాన్ని జతచేసి జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, ములుగులో దరఖాస్తు సమర్పించాలని సూచించారు.మరిన్ని వివరాలకు 9676748005, 8096050491 నంబర్లను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

## గడువులోపు గణన ఫారాల పంపిణీ పూర్తి చేయాలి

**ప్రధాన ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి ఆదేశం.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్ 29:** ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా గణన ఫారాల పంపిణీని నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి, ఐఏఎస్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ములుగు జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ గణన ఫారాలను బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) మాత్రమే ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికార వ్యక్తులతో ఫారాలను పంపిణీ చేయరాదని ఆదేశించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరుకు గణన ఫారం అందేలా చూడడంతో పాటు, వారు తప్పనిసరిగా ఫారం సమర్పించేలా అవగాహన కల్పించాలని సూచించారు. గణన ఫారాన్ని సమర్పించిన ఓటర్ల వివరాలు మాత్రమే ముసాయిదా ఓటరు జాబితాలో కొనసాగుతాయని తెలిపారు.సంబంధిత అధికారులు ఇంటింటికీ వెళ్లి నిర్ణీత గడువులోపు గణన ఫారాల పంపిణీని పూర్తి చేయాలని, ఓటర్లలో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి, సహాయ ఎన్నికల నమోదు అధికారి తహసీల్దార్ విజయభాస్కర్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

### అధికారులకు అదనపు కలెక్టర్ మహేందర్ జి ఆదేశం.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,జూన్ 29:** ప్రజావాణి ద్వారా ప్రజలు సమర్పిస్తున్న వినతులను ప్రాధాన్యంగా తీసుకుని నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ వారపు ప్రజావాణిలో మొత్తం 81 దరఖాస్తులు అందాయి. వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 18, పెన్షన్లకు 9, భూ సమస్యలకు 26, ఇతర శాఖలకు సంబంధించిన 28 దరఖాస్తులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి వినతిని బాధ్యతగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సత్వర సేవలు అందేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్ఓ రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోలీసుల కొరడా ఝుళిపించారు

### నిబంధనలు లేకపోతే వాహనం స్టేషన్‌కే.

### పసర ఎస్. ఐ. ఎస్. కె. తాజుద్దీన్



**గోవిందరావుపేట, ప్రభాతవార్త** 'పత్రాలు లేవా..? స్టీరింగ్ వదిలేయ్, వాహనం మావద్దే ఉంటుంది" అంటూ పసర పోలీసులు ట్రాఫిక్ ఉల్లంఘన దారులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ములుగు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐ.పీ.ఎస్.ఆదేశాలతో డీఎస్పీ రవీందర్ దిశానిర్దేశంలో, సి. ఐ. పత్తిపాక దయాకర్ పర్యవేక్షణలో ఎస్. ఐ. ఎస్.కె. తాజుద్దీన్ బృందం సోమ వారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో రోడ్డెక్కి స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. గోవిందరావుపేటకు చెందిన కొత్త శ్రీకాంత్, లాలాయిగూడెంకు చెందిన కొట్టెం భరత్ నడుపుతున్న గిళీ25బి1820 ట్రాక్టర్‌తో సహా రెండు ట్రాక్టర్లను అక్కడికక్కడే సీజ్ చేశారు. కారణం ఒక్కటే – చట్టం చెప్పిన పత్రాలు లేవు. లైసెన్స్ లేదు, ఇన్సూరెన్స్ లేదు, ఫిట్‌నెస్ లేదు... ఇక రోడ్డెక్కే అర్హత ఎక్కడిది?

**పోలీసుల ఘాటు హెచ్చరిక:**

"రోడ్డు మీ ఇష్టం వచ్చినట్లు నడపడానికి మీ తాతల జాగీరు కాదు. హెల్మెట్ లేకుండా బైక్, పత్రాలు లేకుండా వాహనం తీస్తే కేసు పక్కా. మోటారు వాహన చట్టం చూస్తూ ఊరుకోదు" అని ఎస్సై తాజుద్దీన్ తేల్చిచెప్పారు."ఒకరి నిర్లక్ష్యం పది మంది ప్రాణం తీస్తుంది. మీ కుటుంబం కోసమైనా నిబంధనలు పాటించండి. లేకపోతే జరిమానా కాదు, జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుంది"

**గుర్తుంచుకోండి:**

డ్రైవింగ్ లైసెన్స్,ఆర్. సి.ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ – ఈ నాలుగూ లేకుండా వాహనం బయటకు తీయొద్దు. ప్రాణం కంటే పత్రం ఎక్కువ కాదు, కానీ పత్రం లేకపోతే ముప్పు...ప్రజల ప్రాణ భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం – నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదుని,పసర ఎస్.ఐ. తాజుద్దీన్ అన్నారు

## అటవీ భూమిలో ఆట స్థలం కావాలి

### డి.ఎఫ్. ఓ.కు వినతిపత్రం ఇచ్చిన పసర యువత



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర గ్రామంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామ యువత సోమవారం నాడు జిల్లా అటవీ సంరక్షణాధికారి డి. ఎఫ్. ఓ. కార్యాలయానికి చేరుకున్నారు.పసర సేవా సమితి (గ్రౌండ్ సాధన కమిటీ) ఆధ్వర్యంలో గ్రామ శివారులో ఉపయోగంలో లేని అటవీ శాఖ భూమిని గుర్తించి, దాన్ని క్రీడా మైదానంగా అభివృద్ధి చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ డి.ఎఫ్ ఓ. కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు సునీల్ కుమార్ మాట్లాడుతూ, "గ్రామంలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువత, విద్యార్థులు ఎంతో మంది ఉన్నారు. కానీ గ్రౌండ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యువత ఆరోగ్యంగా ఎదగడానికి, చెడు అలవాట్లకు దూరంగా ఉండడానికి ఆట స్థలం తప్పనిసరి. అందుకే అటవీ భూమిలో గ్రౌండ్‌కు అనుమతి ఇవ్వాలి" అని కోరారు.కోశాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఒక్కటిగా నిలుద్దాం గ్రౌండ్ సాధిద్దాం అనేది మా నినాదం. అధికారులు వెంటనే స్థలం పరిశీలించి సానుకూలంగా స్పందించాలి" అని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు, సంబంధిత సిబ్బందితో స్థల పరిశీలన చేయించి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మువ్వా భాను ప్రకాష్, సమితి సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ల్యాద శ్యామ్‌రావు ఏకగ్రీవ ఎన్నిక.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:**



మల్లంపల్లి మండల నూతన సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మల్లంపల్లి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావును సోమవారం మండలంలోని 10 గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే సమావేశంలో భూపాల్‌నగర్ సర్పంచ్ రమణారెడ్డిని ఉపాధ్యక్షుడిగా, గుత్తూరు తండా సర్పంచ్ రాజు నాయక్‌ను జనరల్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ల్యాద శ్యామ్‌రావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, హెల్త్ అండ్ మెడికల్ సెల్ వింగ్ చైర్మన్ డాక్టర్ రవిబాబును సర్పంచులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, డాక్టర్ రవిబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు చిట్టి రెడ్డి రామ్‌రెడ్డి, కుడిశెలకుంట సర్పంచ్ అనిత రామ్మోహన్ రెడ్డి, రామచంద్రపురం సర్పంచ్ స్వరూప ప్రతాప్ రెడ్డి, శ్రీనగర్ సర్పంచ్ ఆకుల మల్లేష్, ముద్దునూరు తండా సర్పంచ్ వనిత రాజేందర్, శివతండా సర్పంచ్ భాస్కర్, దేవ్‌నగర్ సర్పంచ్ సంతోష్, మహమ్మద్ గౌస్‌పల్లి సర్పంచ్ కార్తీక్, కక్కర్ల సాంబయ్య, షాపూర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## ములుగు జిల్లా మత్స్యశాఖ అధికారికి ఘన వీడ్కోలు

**ములుగు, ప్రభాతవార్త**



ములుగు జిల్లా మత్స్యశాఖ అధికారిగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన టి. సల్మాన్ ఖాన్‌కు ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది.సోమవారం మత్స్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఏర్ల వెంకన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సల్మాన్ ఖాన్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దోలు రమేష్, కంబాల రవి, జిల్లా ఫిషరీస్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు మారబోయిన రవీందర్, గోవిందరావుపేట మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పి. రమేష్, ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ ఎన్. మోనిక, అసిస్టెంట్ ఫీల్డ్ ఆఫీసర్ హారిక, ఫిషరీస్ అసిస్టెంట్ సి. నవీన్, జంగిటి రాజయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ, తన పదవీ కాలంలో సహకరించిన అధికారులకు, మత్స్యకార సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మత్స్యశాఖ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని, రిటైర్మెంట్ తర్వాత కూడా సమాజ సేవలో ఉంటానని తెలిపారు.

## గోవిందరావుపేటలో అధికారుల ఆకస్మిక తనిఖీలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



మండలంలోని టీజీ మోడల్ స్కూల్, ఎస్సీ బాలుర వసతి గృహం, బీసీ బాలికల వసతి గృహాలను డిప్యూటీ సీ.ఈ.ఓ. కృష్ణప్రసాద్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, స్టడీ అవర్స్ నిర్వహణ, స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. వసతి గృహాల్లోని మౌలిక సమస్యలను అడిగి తెలుసుకుని, లోపాలు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీల్లో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, వసతి గృహాల సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సహించేది లేదని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని డిప్యూటీ సీఈఓ హెచ్చరించారు. "హాస్టళ్లు హోటళ్లు కావు, విద్యార్థుల గుడులు" అని స్పష్టం చేస్తూ బాధ్యతలను గుర్తుచేశారు.

### డైట్ యువర్ డిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలి

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జూన్ 29:** వరంగల్ 2 డిపో ఆధ్వర్యంలో తేదీ :30062026 మంగళవారం రోజున ఉదయం 10:00 నుండి 11:00 గంటల వరకు డైల్ యువర్ దీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ లీ.రవి చందర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు కావున ములుగు జిల్లా మండలాలు అయిన, ములుగు, వెంకటపూర్, గోవింద రావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు మరియు వెంకటాపురం మండల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని సలహాలు, సూచనలు మరియు ఫిర్యాదులు కొరకు ఫోన్ నెంబర్ 7382425150 సంప్రదించగలరని తెలిపారు.

# తెలంగాణ లో డబుల్ ఇంజన్ సర్కార్...

**. రాహుల్ పార్ట్ టైమ్ పొలిటీషియన్... బీజేపీ బూత్ అధ్యక్షుల సమావేశంలో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ .**

**.ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో; జూన్ 29. (ప్రభాత వార్త).**

తెలంగాణ లో డబుల్ ఇంజన్ సర్కార్ బీజేపీ ప్రభుత్వం వస్తుంది అని, రాహుల్ పార్ట్ టైమ్ పొలిటీషియన్ అని బీజేపీ బూత్ అధ్యక్షుల సమావేశంలో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ అన్నారు. బూత్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉంది తెలంగాణ ఈరోజు రాష్ట్రంగా ఉందటే సర్దార్ వల్లభాయి పటేల్ కృషి అని, ప్రజల ఉత్సాహం చూస్తుంటే 2028లో తెలంగాణ బీజేపీ అధికారం ఖాయం అన్నారు తెలంగాణ ఏర్పాటుకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా బిజెపి సహకరించింది. మేం ప్రతిపక్షంలో ఉంటే ప్రజల కోసం పోరాడుతాం మేము అధికారంలో ఉంటే ప్రజల కోసం పనిచేస్తాం ప్రతి ఇంటికి బీజేపీ నీ తీసుకెళ్లడమే మీ ముందున్న ప్రధాన కర్తవ్యం బీజేపీ ప్రతి కార్యకర్త ఫుల్ టైమ్ పొలిటిషన్ గత బిఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు చూసాం వాళ్ళు కేవలం కుటుంబం కోసమే పనిచేశారు... ప్రజల కోసం పనిచేయలేదు అందుకే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారు హామీలు ఇవ్వడం, మర్చిపోవడం కాంగ్రెస్ నినాదంగా మారింది హామీలు ఇవ్వడము మర్చిపోవడంను ఈ మూడేళ్ళు చూసాం కేంద్రప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఇంటికి చేర్చాలి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం డిల్లీకి ఏ టి ఎం గా మారింది అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు బిజెపి శ్రేణులు చెప్పాలి



కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై బీజేపీ కార్యకర్తలు పోరాటం చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడితే డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందిమాజీ ప్రధాని పీవీకి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవం ఇవ్వలేదు.. ఆయన ఆవమానించింది కాంగ్రెస్ పీవీనీ అవమానిస్తే...బీజేపీ భారతరత్న ఇచ్చి గౌరవించిందికరోనా టైంలో 80 కోట్లమందిని రక్షించిన ఘనత ప్రధానమంత్రి మోడీది. ఉగ్రవాదులు చోరబాడకుండా సర్జికల్ స్ట్రైక్ రూపంలో బీజేపీ ప్రభుత్వం పనిచేసింది దేశాన్ని సురక్షితంగా ఉంచడంలో బిజెపి కృషిచేసినది. కాంగ్రెస్ డి ఎన్ ఏ లోనే అవినీతి ఉంది మత ఆధారంగా రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది... దాన్ని మేము ఒప్పుకోం కాజీపేట కోచ్ ఫ్యాక్టరీతో స్థానికులకు ఉద్యోగవకాశాలు వస్తున్నాయి గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కమలం జెండా ఎగరాలి 2028లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు జీ డబ్లూ ఎం సి ఎన్నికలు సెమీఫైనల్స్ వికసిత్ వరంగల్... వికసిత్ తెలంగాణ మన నినాదం అభ్యర్థుల గురించి ఆలోచించకండి.. బిజెపి జెండాను పట్టే అభ్యర్థులనే గెలిపించండి అని అన్నారు. భారతదేశంలో ఇప్పుడు కమలం వికసిస్తుంది




# సర్పంచ్ ,ఉప సర్పంచ్, కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి

**ఆత్మకూరు, ప్రభాత వార్త జూన్ 29:**



హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ గ్రామస్థులు, వార్డు సభ్యులు సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి పనులు చేపట్టకుండా, గ్రామ పంచాయతీ తీర్మానాలు లేకుండానే తప్పుడు బిల్లులు సృష్టించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో పెద్దాపూర్ సర్పంచ్ ఎలుకటి రవి, ఉపసర్పంచ్ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్‌లపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడిన సర్పంచ్‌ను సస్పెండ్ చేయడంతో పాటు ప్రభుత్వ నిధులను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. అభివృద్ధి పనులు జరగకపోయినా అధికారులు తప్పుడు బిల్లులకు ఎలా ఆమోదం తెలిపారని ప్రశ్నించిన నిరసనకారులు, ఈ వ్యవహారంలో సంబంధిత అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో వార్డు సభ్యులు ఎలుకటి బాలరాజు, గోనె దామోదర్, గోనె రమ, లింగంపల్లి సమత, కోరుకొప్పుల నాగలక్ష్మి, గ్రామస్థులు వేల్పుల సురేష్, లకిడే శివరాం, లింగంపల్లి అనిల్, మోతే రమేష్, గోనె మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో నిఘా నేత్రాల ఏర్పాటుకు డిపిఓ ఆదేశాలు

**భీమదేవరపల్లి: జూన్ 29 (ప్రభాత వార్త)**

భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కొరకు నిఘా నేత్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ముల్కనూర్ ఎస్సై రాజు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లతో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి నిఘా నేత్రాల ద్వారా భద్రతా ప్రయోజనాలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు వివరించడం జరిగింది.ప్రతి గ్రామంలోని ముఖ్య కూడళ్లు, ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాలను గుర్తించి త్వరగతిన నిఘా నేత్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం ఎంపీఓ, నాగరాజు,ఎమ్మార్వో రాజేష్,ముల్కనూర్ ఎస్సై రాజు,వంగర ఎస్సై దివ్య, పాల్గొని,గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలపై చర్చించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసు వారికి సహకరించి మండల భద్రతకు భాగస్వాములు కావాలని అధికారులు కోరారు.

# బెస్ట్ క్లబ్ గా థౌజెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్

**ప్రభాతవార్త సుబేదారి:,**



హనుమకొండ అంట రోడ్డులో ఆదివారం రాత్రి గోల్డెన్ గార్డెన్స్ లో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ 320డ "జిల్లా అవార్డ్స్ నైట్" లో థౌజెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ కు నాలుగవ రీజన్ లో "బెస్ట్ క్లబ్ అవార్డు" లభించడమే కాక బెస్ట్ సెక్రెటరీగా వైద్యం రాజగోపాల్, బెస్ట్ డ్రెస్ కోడ్, బెస్ట్ సర్వీసెస్ ఇన్ డయాబెటిక్ అవార్డులతో పాటు జిల్లా క్యాబినెట్ లో ఉత్తమ సేవలు అందించిన పది మంది క్లబ్ సభ్యులు కూడా అవార్డ్స్ అందుకోవటం జరిగినది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పరికిపండ్ల వేణు మాట్లాడుతూ ఈ లయనిస్టిక్ ఇయర్ లో సమాజానికి ఉత్తమ సేవలు అందించడానికి, అవార్డ్స్ రావడానికి సహకరించిన క్లబ్ సభ్యులకు, చార్టెడ్ మెంబర్స్ కు, బి ఓ డి మెంబర్స్ కు, జిల్లా కమిటీకి మరియు మా సేవలు గుర్తించి అవార్డ్స్ ఇచ్చినందుకు జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్యకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా క్లబ్ సెక్రటరీ వైద్యం రాజగోపాల్ అందించిన తోడ్పాటు అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ (ఎలెక్ట్)నరహరి సుధాకర్ రెడ్డి, ఆర్ సి ఉరుగొండ రాజేందర్, జెడ్ సి చొప్పరి సోమయ్య, క్లబ్ సీనియర్ సభ్యులు అంజిరెడ్డి, దయాకర్ రావు, సంజీవయ్య, వేణుమాధవ్, నరేందర్, పాము శ్రీనివాస్, చంద్రశేఖర్, రమేష్, చిర్ర ఉపేందర్, తాళ్లపల్లి సురేష్ లు అధ్యక్ష, కార్యదర్శులు పరికిపండ్ల వేణు, వైద్యం రాజగోపాల్ లకు అభినందనలు తెలిపారు.

# వరంగల్ సీపీ గా శ్వేతా రెడ్డి..

**. ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో. జూన్ 29. ప్రభాత వార్త.**



వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఎన్. స్వేతా రెడ్డి నియామకం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తాజా ఐపీఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా ఎన్. స్వేతా రెడ్డిను వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నియమించింది. తెలంగాణ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారిణి అయిన స్వేతా రెడ్డి పోలీస్ శాఖలో పలు కీలక బాధ్యతలు నిర్వహిస్తూ సమర్థవంతమైన పరిపాలనతో గుర్తింపు పొందారు. గతంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఎస్పీ, డీసీపీ హోదాల్లో సేవలందించిన ఆమె, మహిళల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో ప్రత్యేక దృష్టి పెట్టే అధికారిగా పేరుగాంచారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ విధానాన్ని అమలు చేయడంలోనూ మంచి గుర్తింపు సంపాదించారు. ఆమె నియామకంతో వరంగల్ కమిషనరేట్‌లో కొత్త నాయకత్వంపై ఆసక్తి నెలకొంది. 10 ఏళ్లలో 9 పోస్టింగులు 2012 బ్యాచ్ ఐపీఎస్ అధికారి ఎన్. శ్వేత రెడ్డి పదేళ్లో 9 పోస్టింగులు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శ్వేత బ్యాచిలర్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ పూర్తి చేసి, 2012 యూపిపిఎస్సీ ద్వారా ఐపీఎస్ సెలెక్టు అయ్యారు. 2016లో ఎస్పీ కామారెడ్డి, 2020లో కామారెడ్డి, 2021లో సీపీ సిద్దిపేట. 2023లో డీసీపీ హైద్రాబాద్ , 2023లో సీపీ సిద్దిపేట, 2024లో డీసీసీ డీడీ హైద్రాబాద్, 2025లో డీసీపీ డీడీ, 2026లో జాయింట్ సీపీ, నార్త్ జోన్ హైద్రాబాద్ సీటీగా చేసిన అనంతరం వరంగల్ సీపీగా బదిలీ జరిగింది.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం,ఎమ్మెల్యే,కెఆర్.నాగరాజు



**కాజిపేట్ మండల్ జూన్29(ప్రభాతవార్త)**

వర్ధన్నపేట నియోజకవర్గం 46వ డివిజన్ మడికొండలోని ఏంఎన్ నగర్ కు చెందిన గడ్డం.రమేష్ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకొని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్.నాగరాజు సోమవారం మృతుని నివాసానికి వెళ్లి భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని,తెలియజేశారు.వారి వెంట డివిజన్ ముఖ్యనాయకులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన బోధన అందించాలి

**ప్రభాతవార్త సుబేదారి:**

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సులభంగా అర్థమయ్యే విధంగా చార్టులు, బొమ్మలు, ఆట వస్తువులు (ప్లే ఎక్విప్‌మెంట్) వినియోగిస్తూ నాణ్యమైన బోధన అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు.సోమవారం హనుమకొండ న్యూశాయంపేట పోచంపల్లి ప్రభుత్వ పాఠశాల లోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారుల హాజరు వివరాలను అంగన్వాడీ టీచర్ రమను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చిన్నారులతో నేరుగా మమేకమైన కలెక్టర్ వారికి సులభమైన ప్రశ్నలు అడిగి అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుడి పాత్రలో బోర్డుపై ఆంగ్ల అక్షరాలు రాసి వాటిని గుర్తించగలరా అని అడిగి చిన్నారుల పఠన నైపుణ్యాన్ని పరీక్షించారు.బోధనలో ఉపయోగిస్తున్న చార్టులు, విద్యా సామగ్రి, అభ్యాస పట్టికలను పరిశీలించిన కలెక్టర్ వాటి వినియోగంపై అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి చిన్నారి ఆనందంగా నేర్చుకునే వాతావరణాన్ని కల్పించడంతో పాటు, వారి మానసిక, శారీరక వికాసానికి అనుగుణంగా బోధన సాగాలని పేర్కొన్నారు.ఈ తనిఖీలో జిల్లా సంక్షేమ అధికారి విశ్వజతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పట్టపగలే ద్విచక్ర వాహనం చోరీ

**భీమదేవరపల్లి: జూన్ 29 (ప్రభాత వార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో ఓ ద్విచక్ర వాహనం సోమవారం చోరీకి గురైనట్లు బాధితుడు తెలిపారు.బాధితుడు బొక్కల భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రోజువారీ లాగే తన ద్విచక్ర వాహనాన్ని ఇంటి ముందు నిలిపి ఉంచారు. ద్విచక్ర వాహనం ఏపీ 15 ఏ వై 9844 ఉదయం సుమారు 11 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆ వాహనాన్ని దొంగిలించారు. ఇంటి ముందున్న వాహనం కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో

# ఇంటింటి సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వరంగల్ సిటి జూన్29 ప్రభాతవార్త

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆరేపల్లి, తిమ్మాపూర్, లక్షి ్మ పురం, రాంగోపాల్ పూర్ లో నిర్వహిస్తున్న ఇంటింటి ఎన్యూమరేషన్ సర్వేను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు చేపడుతున్న ఇంటింటి సర్వే, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఓటరు వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించి,



ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వివరాలను ఖచ్చితంగా నమోదు, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) చేయాలని బిఎల్ఓను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) పరిశీలనలో వరంగల్ ఆర్డీవో సుమ, వరంగల్, ఖిలావరంగల్ తహసిల్దార్ లు శ్రీకాంత్, ఇక్బాల్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## తూర్పు జర్నలిస్టులకు అండగా ఉంటాం

### అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తాం

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్ సిటి జూన్29 ప్రభాతవార్త



వరంగల్ తూర్పు లో పనిచేసే అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్రావు అన్నారు. సోమవారం హన్మకొండలోని ఆయన నివాసంలో కొండా మురళీధర్ రావును జర్నలిస్ట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను అర్హులైన జర్నలిస్టులందరికీ ఇవ్వాలని కొండా మురళీధర్ రావును జర్నలిస్ట్ ప్రతినిధులు కోరారు. కాగా దానికి స్పందించిన ఆయన అర్హులైన వారందరికీ ఇస్తానని ప్రకటించారు. ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని, సీనియార్టీ బేస్ మీద ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జర్నలిస్టులు పారదర్శకంగా పనిచేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు జర్నలిస్టులు తమ వంతు ప్రయత్నం చేయాలని కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో జర్నలిస్టుల సంఖ్య చాలా కనబడుతుంది. కానీ ఆ మేరకు వార్తా కథనాలు కనబడడం లేదని ఆయన అన్నారు. ఇక నుంచైనా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేలా జర్నలిస్టులు కృషి చేయాలని కోరారు. త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పగిస్తామని చెప్పారు. అలాగే తూర్పు జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా కొండా మురళి ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ప్రతినిధులు కోరుకొప్పుల నరేందర్, జక్కు విజయ్, కందుల శ్రీధర్, జన్ను స్వామి, విజయన్, హరీష్, బాలాజీ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ మినీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### రేగొండ శాఖ బ్యాంకు మేనేజర్ నరేష్

రేగొండ జూన్ 29 ప్రభాతవార్త :



ఖాతాదారులు ఎస్బిఐ మినీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ రేగొండ శాఖ బ్యాంక్ మేనేజర్ నరేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ని పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్బిఐ బిసి సి ఎస్ పి పాయింటును బ్యాంకు మేనేజర్ నరేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన మోటం రాజు మినీ బ్యాంకును నిర్వహిస్తారని మేనేజర్ తెలిపారు. ఈ మినీ బ్యాంకులో జీరో బ్యాలెన్స్ అకౌంట్, కేవైసీ అప్డేషన్, నగదు డిపాజిట్, విత్ డ్రా వంటి సేవలు అందుబాటులో ఉంటాయని మేనేజర్ తెలిపారు. పది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు జీరో బ్యాలెన్స్ అకౌంట్స్ తెరవవచ్చునని అన్నారు. బ్యాంకుకు వెళ్లే అవసరం లేకుండా గ్రామం లోనే బ్యాంకింగ్ సేవలు పొందవచ్చని నరేష్ పేర్కొన్నారు. ఎస్బిఐ బ్యాంక్ సిబ్బంది, ప్రజలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన బీజేపీ నాయకులు

వర్ధన్నపేట/ జూన్ 29 ప్రభాత వార్త



వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మైదం సంతోష్ (38) ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం ఆ కుటుంబ సభ్యులను శోకసంద్రంలో ముంచెత్తింది. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు వెంటనే స్పందించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ పరామర్శ కార్యక్రమంలో భాగంగా, బీజేపీ రాష్ట్ర నాయకులు వన్నాల వెంకట రమణ 50 కేజీల బియ్యాన్ని, అడుప రాజు 25 కేజీల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, కుటుంబ పెద్దను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న సంతోష్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా వ్యాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ప్రతి నెలా బియ్యం అందజేస్తామని, అలాగే వారి పిల్లల చదువుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా బీజేపీ మాజీ ఉపాధ్యక్షుడు నాంపెల్లి యాకయ్య, మాజీ మండల ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి కృష్ణమూర్తి, కన్నెబోయిన దుర్గయ్య, మూల రాము, సుంకరి బాబు, సట్ల అనిల్, ఎలిశాల రాకేష్, పాల వెంకటేశం, వేల్పుల కార్తీక్, మల్లెపాక రాకేష్, తాండ్ర హరీష్ తదితర బీజేపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కుక్కల నియంత్రణకు చర్యలు

భూపాలపల్లి, జూన్ 29, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలో వీధి కుక్కల సంఖ్య నియంత్రణకు మరియు ప్రజల భద్రత దృష్ట్యా యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంలో కుక్కల శస్త్రచికిత్స (స్టెరిలైజేషన్) కార్యక్రమాన్ని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వీధి కుక్కల పెరుగుదలను నియంత్రించడం, రేబీస్ వంటి వ్యాధులను నివారించడం ప్రధాన లక్ష ్యమని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ వార్డులలో కుక్కలను పట్టుకొని ఎబిసి కేంద్రానికి తరలించి, అక్కడ వైద్యుల పర్యవేక్షణలో శస్త్రచికిత్సలు నిర్వహించి, అనంతరం వాటిని తిరిగి అదే ప్రాంతాల్లో విడుదల చేస్తామని తెలిపారు. వీధి కుక్కలను పట్టుకునే సమయంలో మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ఎవరైనా వీధి కుక్కల సమస్యలపై సమాచారం ఇవ్వదలచిన పక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని కమిషనర్ సూచించారు.



## వరంగల్ వార్త

## తెలంగాణ మోడల్ స్కూల్ "వంచనగిరి" లో స్పాట్ అడ్మిషన్స్

గీసుగొండ జూన్ 29 ప్రభాతవార్త.

వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం వంచనగిరి ఆదర్శ పాఠశాలలో (టి జి ఎం ఎస్ ) 6 తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని తరగతులలో విద్యార్థిని విద్యార్థులకు నిర్ణీత సంఖ్యలో 30 6 2026 నుండి 02072026 వరకు స్పాట్ అడ్మిషన్లు కల్పించ బడతాయని ఆసక్తి ఉన్న విద్యార్థిని, విద్యార్థులు నిర్ణీత గడువులో వచ్చి అడ్మిషన్లు తీసుకోగలరని ప్రిన్సిపల్ బయ్య సునీత. తెలిపారు.

## నిర్మాణాత్మక పోరాటాలను పెంపొందించాలి

### ఎంసిపిఐ(యు)జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్

వరంగల్ సిటి జూన్29 ప్రభాతవార్త




పాలకుల వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా నిర్మాణాత్మక ఉద్యమాలను చేపట్టాలని ఆ దిశలో వామపక్ష కమ్యూనిస్టు నిర్మాణాత్మక పోరాటాలు పెంపొందించాలని ఎంసిపిఐ(యు) జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపునిచ్చారు. సోమవారం ఎం సి పి ఐ (యు) ఏకీకరణ రాష్ట్ర నిర్మాణ సదస్సు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. జాతీయ కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ పాల్గొని మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం దేశం వెలిగిపోతుందని ప్రచార ఆర్భాటం చేస్తూ ఆచరణలో ఆకలి దారిద్యం ఆత్మహత్యలు పెంచి పోషిస్తున్నాడని పేర్కొన్నారు. అమెరికా ట్రంపు విధానాలకు దాసోహమై దేశాన్ని ప్రజలను అధోగతి పాలు చేస్తున్నాడని అన్నారు. పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు కుల్దీప్ సింగ్ మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ లాంటి బూర్జువా భూస్వామ్య పెట్టుబడుదారి పాలక పార్టీలకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఏకతాటిపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. చీలిన గ్రూపులన్ని ఏకమై పోరాటాలు చేయాలని ఈ సదస్సులో పార్టీ ఏకీకరణ తీర్మానాన్ని, పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మోర్తాల చందర్ రావు ప్రతిపాదించగా రాష్ట్ర కార్యదర్శి బలపరచగా సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేసేందుకు ఈ ఏకకాలం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. అనంతరం నూతన రాష్ట్ర కార్యదర్శిగా కామ్రేడ్ గాదగోని రవి, రాష్ట్ర కార్యదర్శివర్గం 23 మంది, రాష్ట్ర కమిటీ 70 మందితో ఎన్నికయింది. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల సాధన కోసం పూర్వ విద్యార్థులు

వరంగల్ సిటి జూన్29 ప్రభాతవార్త



మామునూరు మండల సాధన కోసం గ్రామంలోని పూర్వ విద్యార్థులు పాల్గొని రిలే నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపారు. మండల సాధన కోసం రిలే నిరాహార దీక్షలో198889 సంవత్సరం బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొని తమ వంతు కార్యాచరణ మొదలుపెట్టారు. అలాగే మండల ఏర్పాటు ను చుట్టూ ప్రక్కల గ్రామల ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం గ్రహించి మామునూరు ను మండలం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహారదీక్షలో భూంపల్లి జయశంకర్, కక్కర్ల సదానందం మాజీ ఎంపీపీ, ఎలిగేటి కుమారస్వామి, ఎలిగేటి యాదగిరి, ఊరుగొండ రాజేందర్, కొత్త కొండ మురళి, గంటా రవీందర్ రెడ్డి, కొత్త రవికుమార్, సింగారపు బాబు, ఊరుగొండ మురళి, సింగారపు ఆహా రోన్, వడ్డేపల్లి ప్రకాష్, సల్లూరి నరేందర్, సల్లూరి కుమారస్వామి, ఎండి యాకుబ్ పాషా పాల్గొన్నారు.

# ప్రతి గడపకు సంక్షేమం.. ప్రతి సమస్యకు పరిష్కారం..

**ప్లాస్టిక్ రహిత జనగామ.. పాఠశాలల నుంచే అవగాహన**
**జిల్లా స్థాయి సమీక్షలో ప్రత్యేక అధికారి దేవసేన.**

.ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు బలమైన పునాది వేసిందని ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, కాలేజియేట్, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని,



ప్రజల సమస్యల పరిష్కారాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్,



అదనపు కలెక్టర్ బెన్షాలోంతో కలిసి ఆమె 99 రోజుల కార్యాచరణ అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అమలైన అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక అధికారికి వివరించారు. ఈ సందర్భంగా దేవసేన మాట్లాడుతూ.. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో గ్రామ, వార్డు స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరించే వ్యవస్థ బలోపేతమైందన్నారు. ఇదే స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేయడంతో పాటు ప్రజలతో ప్రత్యక్ష అనుసంధానం పెంచాలని ఆదేశించారు. జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, గ్రామాలు, పట్టణాల్లో తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. పరిశుభ్రత కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమంగా నిర్వహించాలని సూచించారు. విద్యారంగంలో జిల్లాలో అమలవుతున్న వినూత్న కార్యక్రమాలను అభినందించిన ఆమె.. నిరుపేద విద్యార్థులకు అందిస్తున్న ఆన్ అకాడమీ తరగతులు పోటీ పరీక్షలకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాల స్థాయి నుంచే కృత్రిమ మేధ (ఎ ఐ)పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఐకేపీ సంఘాల ద్వారా ఎరువుల దుకాణాల నిర్వహణతో మహిళా సంఘాలకు ఆదాయం పెరగడంతో పాటు రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. జిల్లాలో 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు



చేశామని తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తమ శాఖల పురోగతిని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 365బి రహదారికి మోక్షం ఎప్పుడో...?

**అడుగడుగునా గుంతలతో నరకయాతన**
**చిన్న వర్షానికి చిత్తడిగా**
**మారిన జాతీయ రహదారి**

బచ్చన్నపేట, జూన్ 29 ప్రభాతవార్త

:భువనగిరి ఎంపీ జాతీయ రహదారి365బి పనులపై పలుమార్లు సమీక్షలు నిర్వహించినా, బచ్చన్నపేట మీదుగా వెళ్లే రహదారి పరిస్థితిలో మాత్రం మార్పు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కురిసిన స్వల్ప వర్షానికే రోడ్డు గుంతలమయంగా మారి చెరువును తలపించింది. ముఖ్యంగా బచ్చన్నపేట



పరిధిలో సుమారు రెండు కిలోమీటర్ల మేర అడుగడుగునా గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాద భయంతో ప్రయాణిస్తుండగా, భారీ వాహనాల రాకపోకలతో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. జాతీయ రహదారి అయినా నిర్వహణ లోపించడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులతో కాకుండా, నాణ్యమైన శాశ్వత పనులు చేపట్టి రహదారిని ప్రయాణయోగ్యంగా మార్చాలని ప్రజలు, వాహనదారులు సంబంధిత అధికారులు, కాంట్రాక్ట్ సంస్థను డిమాండ్ చేస్తున్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన
## ఫోన్ కాల్స్ మెసేజ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

బచ్చన్నపేట, జూన్ 29,ప్రభాతవా

బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో సైబర్ నేరాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ ప్రజలకు సైబర్ నేరాలు జరుగుతున్న వివిధ పద్ధతులు, వాటి నుంచి రక్షణ పొందే మార్గాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వవద్దని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు




గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ కు ఫోన్ చేయాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సుమారు 50 మంది ప్రజలు పాల్గొన్నారు.

## దుడ్డే పై గుర్తుతెలియని జంతువు దాడి

తరిగొప్పుల, జూన్ 29 ప్రభాత వార్త :

తరిగొప్పుల మండలం లోని పోతారం గ్రామంలో ఆదివారం దొడ్డేపై జంతువు దాడి పట్ల కలకలం రేగింది. సంఘటన సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వంగపల్లి నర్సయ్య బావి వద్ద మేత మేస్తున్న దుడ్డెపై గుర్తు తెలియని జంతువు దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. విషయం తెలిసిన వెంటనే బాధిత రైతు, గ్రామస్తులు సంబంధిత అటవీ, పశుసంవర్ధక శాఖ అధికారులకు పలుమార్లు ఫోన్ చేసినా ఎవరూ స్పందించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రంగా గాయపడిన పశువును కాపాడేందుకు పశు వైద్యులచే ప్రథమ చికిత్స అందించారు. వెంటనే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని



గాయపడిన పశువుకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, దాడి చేసిన జంతువును గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# జనగామ



## ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యత :కలెక్టర్



జనగామ టౌన్, జూన్ 29 ప్రభాతవార్త

:జిల్లాలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్‌షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు శాఖల వారీగా పరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, అలాగే స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించుటకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అదే విధంగా పెండింగ్ లో గల ఆర్జీలను నిర్దేశించిన వ్యవధిలోపు పరిష్కరించుటకు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 401 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రంగా రావు, డీఆర్డీఓ భాస్కర్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పశువులను దొంగలించిన ఇద్దరి అరెస్ట్
## 7 గేదెలు, వాహనం స్వాధీనం



జనగామ, జూన్ 29 ప్రభాతవార్త :

జనగామ జిల్లాలో వరుసగా పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను జనగామ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 7 గేదెలు, రెండు మొబైల్ ఫోన్లు, అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం, రూ.50 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వీర్ల వెంకట్రావు, చిత్తూరి గంగాధర్‌లు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పశువులను దొంగిలించి విక్రయిస్తూ వచ్చారు. మే, జూన్ నెలల్లో జనగామ పరిసర ప్రాంతాల్లో మూడు విడతలుగా గేదెలు, దూడలను దొంగిలించి వాటిలో కొన్నింటిని ఆంధ్రప్రదేశ్‌లోని వినుకొండ పశువుల సంతలో విక్రయించినట్లు విచారణలో వెల్లడైంది. దొంగిలించిన పశువులను తరలిస్తున్నారనే సమాచారం మేరకు సోమవారం ఉదయం వడ్లకొండ క్రాస్‌రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ ఎం. భరత్ సిబ్బందితో కలిసి అనుమానాస్పదంగా వెళ్తున్న అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. పశువులకు సంబంధించిన రసీదులు చూపించలేకపోవడంతో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి 7 గేదెలు, రెండు మొబైల్ ఫోన్లు, అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం, వినుకొండలో గేదెల విక్రయం ద్వారా వచ్చిన రూ.50 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేసు దర్యాప్తు వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆదేశాల మేరకు, ఏసీపీ భీమా శర్మ పర్యవేక్షణలో, జనగామ సీఐ పి. సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ ఎం. భరత్‌తో పాటు పోలీసు సిబ్బందిని వరంగల్ సీపీ అభినందించారు.

# ఖరీఫ్ సీజన్‌లో పత్తిసాగుతో అధిక దిగుబడులు



## వ్యవసాయ శాస్త్రవేత్త డా.సౌమ్య

దుగ్గొండి, జూన్ 29, ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌లో అధిక సాంద్రత పద్ధతి ద్వారా పత్తి సాగు చేయడం వల్ల రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి మెరుగైన ఆదాయం పొందవచ్చని కేవీకే మామునూరు శాస్త్రవేత్త డా. సౌమ్య తెలిపారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సాంప్రదాయ పద్ధతిలో పత్తి సాగుతో పోలిస్తే అధిక సాంద్రత పద్ధతిలో మొక్కల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల భూమిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ విధానంలో సరైన అంతరంతో నాట్లు వేయడం, సమయానుకూలంగా ఎరువుల నిర్వహణ, నీటి యాజమాన్యం, కలుపు నివారణ మరియు శాస్త్రీయ సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. అంతేకాకుండా యాంత్రీకరణకు ఈ విధానం అనుకూలంగా ఉండటంతో కూలీల కొరత సమస్యను అధిగమించడమే కాకుండా సాగు ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని చెప్పారు. పంట కాలం తక్కువగా ఉండడం వల్ల పత్తి కోత త్వరగా పూర్తై అనంతరం మొక్కజొన్న, కంది, శనగ వంటి రెండో పంటలను సాగు చేసుకునే అవకాశం రైతులకు లభిస్తుందని పేర్కొన్నారు. దీంతో భూమి వినియోగ సామర్థ్యం పెరిగి రైతుల వార్షిక ఆదాయం మెరుగుపడుతుందని తెలిపారు. రైతులు సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభారాణి వెంకటేశ్వర్లు, కేవీకే సిబ్బంది హర్షరెడ్డి, సాయిచంద్, మరియు పిఎసిఎస్ చైర్మన్ ఊరటి మహిపాల్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ నాంపల్లి సుధాకర్ మాజీ ఎంపీటీసీ లు ఊరటి రవి, విజయ మోహన్ రావు గ్రామ పెద్దలు విద్యావేత్త హింగే బుజంగారావు పొగాకు కృష్ణ మూర్తి ఊరటి రామ చంద్రు జిల్లా మాజీ డైరెక్టర్ తాళ్లపెల్లి విరస్వామి వార్డ్ మెంబెర్స్ ఉరాటి లింగం ఇటికాల మోతికు నాంపల్లి రాజయ్య గొర్కటి రాజు కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించుకున్న సినీ నటుడు సుమన్

**-పూర్ణకుంభంతో స్వాగతం పలికిన దేవాలయ ధర్మకర్త, కమిటీ సభ్యులు**

**-స్వామిని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్న నటుడు సుమన్**

**-భక్తజన సందోహంతో దేవాలయ ప్రాంగణం**

నల్లబెల్లి, జూన్ 29, ప్రభాతవార్త

ప్రముఖ సినీ నటుడు కలియుగ ఆరాధ్య దైవం శ్రీ శ్రీనివాసుని ప్రతిరూపంగా నటనతో తెలుగు ప్రజల మనసు గెలుచుకున్న మహానుభావుడు సుమన్ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం సందర్శించారు. ముందుగా దేవాలయ ప్రాంగణానికి చేరుకున్న సినీ నటుడు సుమన్ కు దేవాలయ ధర్మకర్త తాటిపల్లి రవీందర్, దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గందె శ్రీనివాస్ గుప్తా, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ మూల విరాట్ శివలింగానికి లక్ష ఎనిమిది బిల్వదళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండ కలిశారాధన కార్యక్రమం చేపట్టిన నటుడు సుమన్ ఆలయ ప్రాంగణంలోని సకల దేవతలను సందర్శించారు. అనంతరం దేవాలయ శాశ్వత ధర్మకర్త తాటిపల్లి రవీందర్ ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ విశ్రాంత ప్రధాన అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు చేతుల మీదుగా సినీ నటుడు సుమన్ కు మహత్ ఆశీర్వాదాన్ని అందించి జ్ఞాపికను అందజేశారు. దేవాలయం అర్చకులు పెందోట మురళీమోహన్ ఆచారి, ఉప్పునూతల బ్రహ్మాచార్యులు, మూల విరాట్ కు ప్రత్యేక అలంకరణ చేసి ప్రసాద వితరణ చేపట్టారు.





**-ఆ పరమశివుని దర్శనం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నా....**

**- సినీ నటుడు సుమన్..**

మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలోని పరమశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం తన అదృష్టంగా భావిస్తున్నారని సినీ నటుడు సుమన్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు యావత్ భారతదేశం పాడిపంటలతో వ్యాపార వాణిజ్యాలతో అభివృద్ధి పథంలో నడిచి ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం



మహా ప్రసాద వితరణ కార్యక్రమం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య, సినీ నటుడు సుమన్ బాల్యమిత్రుడు ప్రముఖ ప్రొడ్యూసర్ శ్యామల గణేష్, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పురం బద్రీనాథ్, పడాల మురళి,రామిని సంతోష్, మార్త మార్కండేయ ముత్యాల కుమార్ పురం సతీష్ గుండాల చంద్రమౌళి గంగిశెట్టి నాగభూషణ్ మిట్ట గడపల సాంబయ్య ఉప్పుల రాజేష్ గ్రామస్తులు పరిసర గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సినీ నటుడు సుమన్ ను చూసేందుకు వచ్చిన గ్రామస్తులు భక్తులు తండోపతండాలుగా ప్రాంగణంలో చేరుకొని ఆయనతో ముచ్చటించారు దీంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది, ఈ నేపథ్యంలో సినీ నటుడు సుమన్ తో మండల ప్రజలు ఫోటో ఫోజులు ఇచ్చి ఆనందంగా గంతులు వేశారు.

# సినీ నటుడు సుమన్‌కు ఘన సన్మానం

నల్లబెల్లి, జూన్ 29, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ డైరెక్టర్, సినీ నటుడు తల్వార్ సుమన్ గౌడ్‌కు గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) ఆధ్వర్యం లో సోమవారం ఘన సన్మానం నిర్వహించారు. నల్లబెల్లి లోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయానికి దర్శనం కోసం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమన్ గౌడ్‌ను మోకుదెబ్బ నాయకులు,నల్లబెల్లి గ్రామ గౌడ సంఘం సభ్యులు శాలువా,బొకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు గొపగాని వెంకటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సాధానందం గౌడ్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు మేడిపల్లి రాజు గౌడ్, మండల అధ్యక్షుడు తడుక కొమురయ్య గౌడ్, చెన్నారావుపేటకు చెందిన గోడిశాల మల్లయ్య గౌడ్, శనిగరం సర్పంచ్ ఊటుకూరి అశోక్ గౌడ్ తో పాటు పలువురు కులస్తులు పాల్గొన్నారు.




## వరంగల్ సభకు తరలిన బీజేపీ నాయకులు



చెన్నారావుపేట, జూన్ 29, ప్రభాతవార్త

వరంగల్‌లో చేపట్టిన సభకు బిజెపి బూత్ స్థాయి అధ్యక్షులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో సోమవారం సభ నిర్వహించగా బీజేపీ మండల అధ్యక్షుడు దామెరుప్పుల శేఖర్ ఆధ్వర్యంలో జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా వరంగల్ విచ్చేస్తున్న నితిన్ నబిన్ సభను విజయవంతం చేస్తున్నామన్నారు రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఈ సమావేశం దిశా నిర్దేశం చేయనుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ బూత్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనుబోతులగడ్డలో ఘనంగా బాల గ్రామ సభ



ఖానాపురం, జూన్ 29, ప్రభాతవార్త

మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో సోమవారం బాల గ్రామ సభ కార్యక్రమం సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించగా ఎంపీడీవో అద్వైత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అద్వైత మాట్లాడుతూ పిల్లలకు వారి హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు బాల సభలు దోహదపడతాయని తెలిపారు. విద్యతో పాటు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పిల్లల భాగస్వామ్యం ముఖ్యమని, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు గ్రామ పంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

బాల సభలో విద్యార్థులు తమ సమస్యలను, సూచనలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రత, ఆటస్థలం అభివృద్ధి, మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం వెంకన్న ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం అశోక్, ఉప సర్పంచ్ గొడుగు రమయాకన్న, వార్డ్ మెంబర్లు ఎస్కే మీరా సాబ్, వల్లెపు సమ్మక్క, సాయిలు, మేకల లింగమ్మ, రాంబాబు, ఉపాధ్యాయ బృందం అంగన్వాడి టీచర్లు ఆయలు ఆశా వర్కర్లు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలి

దుగ్గొండి, జూన్ 29, ప్రభాతవార్త



చిన్నపిల్లలు తప్పిపోకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి డా. కిరణ్‌రాజ్ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో సోమవారం రెండో రోజు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయిస్తే అంగవైకల్యం రాదన్నారు. పిల్లలు ఉన్న ఇంటికి వెళ్లి పోలియో చుక్కలు వేయించాలన్నారు. అనంతరం తనిఖీ చేశారు. చుక్కలు వేసే ఇంటికి మార్కు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిమాండ్లు పరిష్కరించాలంటూ సింగరేణి అధికారుల దీక్ష

**రిలే నిరాహారదీక్షకు**

**సర్వత్రా మద్దతు**

**భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త**

కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సింగరేణి శాఖ ఆద్వర్యంలో సింగరేణి అధికారులు భూపాలపల్లి ఏరియాలో సోమవారం రిలే నిరాహారదీక్షలు ప్రారంభం అయ్యాయి. సింగరేణి అధికారులకు వేతన సవరణ, పిఆర్‌పి బకాయిల చెల్లింపు, కోలిండియా అధికారులతో సమానంగా అలవెన్స్‌లు, ఇతర సౌకర్యాల కల్పన వంటి డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ చేపట్టిన దీక్షలు ఈనెల 29 నుండి జూలై 13 వరకు కొనసాగనున్నాయి. సోమవారం దీక్షలలో భూపాలపల్లి శాఖ అద్యక్షులు ఎండి నజీర్, ఎస్ఈ సమ్మిరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ బి విక్రం, అండర్ మేనేజర్ ఎండి అలీం, సీనియర్ అండర్ మేనేజర్ జి ప్రమోద్, సుశాంత్ శ్రీనివాస్, మౌనిక, షైనీ పాల్గొన్నారు. ఈ రిలే నిరాహారదీక్షలకు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మాటూరి రవీందర్, డీజీఎం కృష్ణప్రసాద్, డీజీఎం తిరుపతి, ఏజీఎం జోతి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సెక్యూరిటి



ఆఫీసర్ మురళీమోహన్, ఐటీ మేనేజర్ శంకర్ సంఘీభావం తెలిపారు. కాగా అధికారుల సంఘం చేపట్టిన దీక్ష శిభిరంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సంస్థ అభివృద్దిలో సింగరేణి అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని, వారి సమస్యలను పరిష్కరించటం కోసం ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకుపోవటం జరుగుతుందని ప్రకటించారు. అదే విధంగా సింగరేణి బీసీ అసోసియేషన్ నాయకులు మురళీమోహన్, సత్యనారాయణ మద్దతు పలికారు. ఎంఎల్‌సి సిరికొండ మదుసూదనాచారి రిలే నిరాహారదీక్షకు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపి 10 ఏళ్ల బిఆర్‌ఎస్ పాలనలో ఏనాడు సింగరేణి అధికారులు రోడ్డు ఎక్కి తమ డిమాండ్లు పరిష్కరించాలని ఆందోళన చేపట్టలేదని అన్నారు. కేసిఆర్ పాలనలో సింగరేణి అభివృద్ధి దిశగా పయనించగా నేడు కాంగ్రేస్ పాలనలో నష్టాల ఊబిలోకి వెళ్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి పరిరక్షణ కోసం తమ వంతు పాత్ర పోషిస్తామని, అధికారుల డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని హామీ ఇచ్చారు.

**దీక్షకు మాజీ ఎంఎల్ఎ మద్దతు.....**

సింగరేణి చరిత్రలో తొలిసారిగా సింగరేణి అధికారులు కూడా నిరసనలకు దిగటం ప్రభుత్వంపై ఎంతటి అసంతృప్తి ఉందో అర్థం అవుతుందని భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం అధికారుల సంఘం చేపట్టిన దీక్ష శిభిరంను సందర్శించి వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్యం చేయటం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న పిఆర్‌పి, తదితర డిమాండ్లను పరిష్కరించాలని ఇందుకు కేంద్ర, రాష్ట్ర బొగ్గు శాఖ మంత్రులు చొరవ చూపాలని కోరారు. ఆయన వెంట టీబీజీకేఎస్ నాయకులు దేవరకొండ మదు, కౌన్సిలర్ బోగం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అద్యక్షులుగా రాజునాయక్

**భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జిల్లా అద్యక్షులుగా అజ్మీర రాజునాయక్ నియామకం అయ్యారు. బీజేపీ రాష్ట్ర అద్యక్షులు ఎన్ రాంచందర్‌రావు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర గిరిజన మోర్చా అద్యక్షులు ధరావత్ రవినాయక్ సోమవారం అధికారికంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షులుగా అజ్మీర రాజునాయక్‌ను నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రాజునాయక్ మాట్లాడుతూ రెండవ సారి గిరిజన మోర్చా జిల్లా అద్యక్షులుగా నియమించినందుకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అద్యక్షులు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కన్నం యుగేందర్, వెన్నంపల్లి పాపయ్య, నాగపూరి రాజమౌళి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, కౌన్సిలర్ ఎరుకల గణపతి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వేజ్‌బోర్డు కమిటిని వెంటనే ఏర్పాటు చేయాలి

**జూలై 1న డిమాండ్స్ డే**

**భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త**




సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూలై1న చేపట్టిన డిమాండ్స్ డేను విజయవంతం చేయాలని జాతీయ కార్మిక సంఘాల జేఏసి నాయకులు కోరారు. భూపాలపల్లి పట్టణంలోని కామ్రేడ్ కోంరయ్య భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి పసునూటి రాజేందర్, ఏఐటియుసి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, హెచ్ఎంఎస్ ఏరియా బ్రాంచీ కార్యదర్శి జూపల్లి మల్లేష్, సిఐటియు బ్రాంచీ నాయకులు దుడ్డెల సాయిలు మాట్లాడారు. 12వ వేజ్‌బోర్డు కమిటీని ఏర్పాటు చేయటంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని, జాప్యం చేయటం వలన బొగ్గురంగ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు అన్ని విధాలుగా నష్టపోతున్నారని అన్నారు. అదే విధంగా సింగరేణిలో అనేక సమస్యలు పరిష్కరించటంలో యజమాన్యం జాప్యం చేస్తుందని, ప్రధానంగా మెడికల్ బోర్డు కొనసాగింపు, సొంతింటి పథకం అమలు, ఆదాయపు పన్ను రద్దు వంటి అనేక డిమాండ్లను పరిష్కరించటం లేదన్నారు. సమస్యల సాధన కోసం జూలై 1న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు డిమాండ్స్‌డే కార్యక్రమంను నిర్వహిస్తున్నందున కార్మికులు విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఏఎస్ఐ వెంకటరత్నంకు ఘనంగా సన్మానం

**మొగుళ్లపల్లి, జూన్ 29, ప్రభాత వార్త:**



మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ మంగళవారం పదవీ విరమణ పొందుతున్న రాజారపు వెంకటరత్నం దంపతులను సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. ఎస్సై సురేష్.. వెంకటరత్నం దంపతులకు పూలమాలలు వేసి, శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వెంకటరత్నం పోలీస్ శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఆయన అంకితభావం యువ సిబ్బందికి ఆదర్శమన్నారు. పదవీ విరమణ తర్వాత ఆయన జీవి తం ఆనందంగా సాగాలని ఆకాంక్షి ంచారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి

**పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త:**



మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి మృతుల కుటుంబాలను మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి సోమవారం పరామర్శించి ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం పలువురికి సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన నోముల సదమ్మ ,గుల్లం జిల్లాని, జూకల్ గ్రామంలో తాంపు భద్రయ్య ,సౌడ కిషన్ లు ఇటీవల మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న సిరికొండ మధుసూదనా చారి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు .ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి , అనంతరం పలువురికి ఆర్థిక సాయం అందించారు. అనంతరంపలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. టేకుమట్ల మండలం ఎంపేడు గ్రామానికి చెందిన శ్రీపతి రాజుకు రూ 60 వేలు, రేగొండకు చెందిన మాచర్ల వెంకట రామచంద్రు రూ 36,000, దమ్మన్నపేటకు చెందిన ల్యాదేళ్ల కిష్టయ్యకు రూ 36,000 ,నగారానికి చెందిన మెట్టు రవీందర్ కు రూ 30 వేలు కొత్తగట్టుకు చెందిన భత్తుల రమేష్ కు రూ 22,500, కొత్తగట్టు సింగారానికి చెందిన అనిగల శ్రీకాంత్ కు రూ 27,000 ,రాయప్పల్లికి చెందిన నీతురు అంజన్ రావుకు రూ 24000, రాయపల్లికి చెందిన ఇప్పకాయల రాజశేఖర్ కు రూ 7,500, ఇప్పకాయల సుశీలకు రూ 12000, గొర్లవీడుకు చెందిన మోతుకూరి లింగమూర్తికి రూ 10,500, చెల్పూర్ కు చెందిన బేబీ మేకల ధరణికి రూ 24 వేల, సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరి కాగా వాటిని ఎమ్మెల్సీ మధుసూదన చారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల నాయకులు చింతల రమేష్ ముదిరాజ్, రత్న రవి , కన్నెబోయిన అశోక్, చంద్రమోళి జంబుల చంద్రమోళి, బండి రాజ మొగిలి ,నోముల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## సర్ ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేసిన తహసీల్దార్

**భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త**



ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియను సోమవారం భూపాలపల్లి తహసిల్దార్ లక్ష్మిరాజయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. పట్టణంలోని జవహర్‌నగర్, కృష్ణాకాలనీలలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ నమోదు ప్రక్రియ కొనసాగుతుండగా తహసీల్దార్ లక్ష్మిరాజయ్య తనిఖీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణి వేగవంతం చేయాలని, ఆన్‌లైన్ డేటా ఎంట్రీ శాతం తక్కువగా ఉన్నందున ఎప్పటికప్పుడు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలసి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పిస్తూ నిర్ణిత గడువు లోగా ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.

## వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్‌గా కుమారస్వామి

**భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియా కేటికే ఓసీపీ 2 వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్‌గా బాగోతుల కుమారస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు భూపాలపల్లి ఏరియా వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి కేటికే ఓసీపీ 2 వర్‌మెన్ ఇన్స్‌పెక్టర్‌గా నియమిస్తూ ప్రాజెక్టు ఆఫీసర్‌కు పత్రంను అందజేశారు. దీంతో ప్రాజెక్టు ఆఫీసర్ సోమవారం వర్‌మెన్ ఇన్స్‌పెక్టర్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ కార్యదర్శి పసునూటి రాజేందర్, డిప్యూటి జనరల్ సెక్రటరీ రత్నం సమ్మిరెడ్డి, ట్రక్చర్ కమిటీ మెంబర్ షేక్ హుస్సేన్, ఐఎన్‌టియుసి సీనియర్ నాయకులు శ్రీపతి ప్రభాకర్, బర్ల నారాయణ, బండ బాపు, పొనగంటి కృష్ణ, కంకనాల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

**బయ్యారం, జూన్29, ప్రభాతవార్త:**

బయ్యారం మండలం నామలపాడు ఏకలవ్య పాఠశాలలో నీటి కష్టాలు అనే వార్త కథనానికి స్పందించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం స్కూల్‌ను సందర్శించి నీటి ఇబ్బందులపై ఆరా తీశారు. పాఠశాలలోని తరగతి గదులు, మరుగుదొడ్లను పరిశీలించి టాయిలెట్స్ లో నీరు రాకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి నీటి సమస్య గురించి అడుగగా వారు నీటి కొరత ఉందని చెప్పడంతో నీటి కొరత లేకుండా చూసుకోవాలని



అధికారులను ఆదేశించారు. అనారోగ్యంతో ఉన్న పిల్లలను పలుకరించి వైద్య సేవలను అడిగి ఆరాతీశారు. సిబ్బంది పిల్లలకు ఎమ్మెల్యే పల్స్ పోలియో చుక్కలను వేశారు. ప్రిన్సిపల్ ధనరాజ్‌తో మాట్లాడుతూ నీటి వసతులు ఎక్కడెక్కడ ఉన్నాయో గమనించి తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. నీటి కొరత ఉన్నట్లు మరల నా దృష్టికి వస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్, పాఠశాల ఆర్.సి దీప, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్, నామలపాడు సర్పంచ్ వర్స దీప, సీఐ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరు నమోదుకు కృషి చేయాలి

**గార్ల, జూన్29, ప్రభాతవార్త:**



ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని అందుకు అర్హులైన ప్రతి ఓటరుకు నమోదుపై అవగాహన కల్పిస్తూ ఓటరు నమోదుకు కృషిచేయాలని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతిహతిరాంనాయక్, మండల పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణగౌడ్‌లు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక పరిశీలనలో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పార్టీ అధ్యక్షులు భూక్యఉమామురళినాయక్, ఎంపి బలరాంనాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బిఎల్ఓ, పార్టీ బిఎల్‌ఏలతో కలసి ఓటరు ప్రక్రియను ప్రతిఒక్క కార్యకర్త, పార్టీ ద్వారా శిక్షణ తీసుకున్న బిఎల్‌ఏలు విధిగా కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. రాబోయే రోజుల్లో బూత్‌స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా బిఎల్‌ఏలు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లా నర్సయ్య, మహ్మద్ మోహిన్, యాకుబ్, హతిరాంనాయక్, వీరన్న, వీరస్వామి, రాముడునాయక్, దుర్గారావు, రామకృష్ణ, రాములునాయక్, ముత్తయ్య స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సిగ్నల్‌లేని గ్రామాల రైతులకు అండగా వ్యవసాయ శాఖ

**బయ్యారం, జూన్29, ప్రభాతవార్త:**

బయ్యారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు తన సిబ్బందితో కలసి రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రైతులకు అవసరమైన సేవలను చేరవేయాలనే లక్ష్యంతో ప్రత్యేక చర్యలు చేపడుతుంది. అందులో భాగంగా పందిపంపుల గ్రామంలో మొబైల్ సిగ్నల్ అందుబాటులో లేకపోవడంతో అక్కడి రైతులు యురియా బుకింగ్ చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొనడంతో వారిని కొత్తపేట రైతువేధికకు ఆహ్వానించి యూరియా బుక్‌చేసి సోమవారం రైతులకు పంపిణీ చేశారు. సాగుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా అందడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ వ్యవసాయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల అవసరాలను గుర్తించి సకాలంలో సేవలందించడమే తమ లక్ష్యమని అదేవిధంగా సిగ్నల్ లేని గ్రామాల రైతులకు ఇదే రీతిలో యూరియా బుకింగ్ చేసి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.




# అర్హులైన ఓటరు జాబితాను సిద్ధం చేయడమే సర్ ముఖ్య ఉద్దేశ్యం

**-సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ**

**బయ్యారం, జూన్29, ప్రభాతవార్త:**



అర్హులైన ఓటరు జాబితాను సిద్ధం చేయడమే సర్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని జగ్గుతండాలో సర్ కార్యక్రమాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నకిలీ ఓట్లను తీసేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం అన్నారు. ప్రజలందరు ఓటు సవరణ ఫారాలను జాగ్రత్తగా పూర్తిచేసి బూత్‌లెవల్ అధికారులకు ఇవ్వాలన్నారు. ఎవరికైనా సందేహం ఉంటే బూత్‌లెవల్ అధికారిని సంప్రదించి ఫారంను పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓటర్లు, గ్రామప్రజలు, బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# రైతు అభ్యున్నతియే లక్ష్యంగా సహకార సంఘం కృషి

**గార్ల, జూన్29, ప్రభాతవార్త:**

రైతు అన్ని రకాల ఆర్థిక అభ్యున్నతియే లక్ష్యంగా సహకార సంఘం పనిచేస్తుందని సహకార పరపతి సంఘం చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా కార్యాలయ ఆవరణలో సంఘం డైరెక్టర్లు, సిబ్బంది, రైతులతో కలసి సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29నుండి జూలై 6వరకు సహకార వారోత్సవాలను జరుపాలని సూచించారు. సొసైటి ద్వారా వ్యవసాయ పెట్టుబడులకు రుణాలు, సబ్సిడిపై విత్తనాలు, ఎరువులు, టార్పలిన్‌లు అందిస్తూ వరిధాన్యం, మొక్కజొన్న కొనుగోలు మొదలగు సేవలు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, ఆడెపు వెంకటేశ్వర్లు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, నాదెళ్ల శ్రీనివాస్, గంగావత్ సునిత, నాదెళ్ల రామారావు, కమలమ్మ, సీఈవో సింగు వెంకటేశ్వర్లు, సిబ్బంది భీముడు, హన్మంతు, రవి, చంద్రశేఖర్, రమేష్, ప్రతాప్ రైతులు పాల్గొన్నారు.







# రెండవ రోజు కొనసాగిన పల్స్‌పోలియో

**మహబూబాబాద్ టౌన్, జూన్29, ప్రభాతవార్త:**



పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఐదేళ్లలోపు పిల్లలకు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్ మాట్లాడుతూ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఇంటింటి సర్వేను పరిశీలించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందాయా లేదా అని గుర్తించి ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా పోలియో చుక్కలు వేయించాలని సిబ్బందికి సూచించారు. దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించాలంటే ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలన్నారు. డాక్టర్ శివకుమార్, హెల్త్‌ఎడ్యుకేటర్ పురుషోత్తం, ఎంపిహెచ్‌ఈఓ స్వామి, సబ్‌యూనిట్ ఆఫిసర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డి, అనిల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



ప్రజావాణిలో ప్రజల ద్వారా అందిన పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి 205 ధరఖాస్తులు రాగా పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగలక్ష్మి, డిప్యూటి కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయశాఖ అధికారులు

**మహబూబాబాద్ రూరల్, జూన్29, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏడిఏ శ్రీనివాస్‌రావు విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని గ్రోమోర్‌సెంటర్‌ను తనిఖీ చేసి పత్తి, మిర్చి, వరివిత్తనాల లేబుల్స్, ఇన్వాయిస్ కాపీలను, లైసెన్స్ పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలన్నారు. దుకాణంలో ధరల పట్టికను అందరికి కనిపించేలా ప్రదర్శించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు ఉంటాయన్నారు. విత్తనాల విక్రయానికి సంబందించి రైతులకు రశీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అనంతరం ప్రభుత్వం ప్రొత్సహిస్తున్న ఏడు వరి సన్నరకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి ఉన్నారు.

# తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

నెల్లికుదురు జూన్ 29 ప్రభాతవార్త : తెలంగాణలో బీజేపీ డబల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చందు రాజు యాదవ్ అన్నారు. సోమవారం ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ వరంగల్ కు రానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు మండలం నుండి వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా రామకృష్ణ క్రాస్ రోడ్ వద్ద బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నల్లాని పాపారావుతో కలిసి జండా ఊపి ప్రారంభించారు అనంతరం రాజు యాదవ్ మాట్లాడారు బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ జాతీయ



అధ్యక్షులు బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణపై దిశా నిర్దేశం చేసి కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపనున్నారని అన్నారు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నల్లాని పాపారావు మాట్లాడుతూ క్షేత్రస్థాయి నిర్మాణం అనంతరం అధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పల్లెలన్నీ అభివృద్ధి చెందాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి లు రాస యాకిరెడ్డి, బాదావత్ సురేష్ నాయక్, మెప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్, నాయకులు జాటోత్ యుగేందర్, కుక్కల ఐలయ్య పెరుమాండ్ల శివ సాయి గౌడ్, జల్లె రమేష్, చట్ల సంతోష్ సుందర్, జవహర్లాల్ , సురేష్ యాకన్న, గుంశావళి, మోహన్ రావు, భవుసింగ్, శ్రీకాంత్, యాకయ్య, కృష్ణ, శ్రీను, రమేష్ లక్ష్మణ్, శ్రీను తోపాటు తదితరులు తరలివెళ్లారు.

## గ్రామాలలో అధికారుల విస్తృత సర్వే

నెల్లికుదురు జూన్ 29 ప్రభాతవార్త :



మండలంలోని పలు గ్రామాల్లో ఇంకుడు గుంతలు, టాయిలెట్స్, ఐ హెచ్ హెచ్ ఎల్ పై సోమవారం అధికారులు విస్తృత సర్వే నిర్వహించినట్లు ఎంపిడిఒ సింగారపు కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు మండలం లోని పార్వతమ్మ గూడెం, రావిరాల, వస్రం తండా, కాచికల్ గ్రామాలలో కనీస అవసరాలైన ఇంకుడు గుంతలు, టాయిలెట్స్ లేని వారి వివరాలు సేకరించడం జరిగిందన్నారు రావిరాల గ్రామం తో పాటు పలు గ్రామాల్లో ఫీడర్ ఛానల్ కాలువ మరమ్మత్తు పనులు చేయడం జరుగుతుందన్నారు గ్రామాలలో నూతనంగా ఇల్లు నిర్మించుకునే వారు తప్పనిసరిగా గ్రామ పంచాయతీ అనుమతి తో ఇంకుడు గుంతలు, టాయిలెట్స్ నిర్మించాలని సూచించారు

## ఓరుగల్లు సభకు తరలిన ఇనుగుర్తి కాషాయ దళం

**వరంగల్ సభతో కార్యకర్తల్లో నూతనోత్తేజం: మండల అధ్యక్షుడు దుంపల సందీప్**

ఇనుగుర్తి, జూన్ 29, ప్రభాతవార్త: ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో సత్తా చాటేందుకు ఇనుగుర్తి బీజేపీ శ్రేణులు సమర శంఖం పూరించాయి. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్న జిల్లా బూత్ కార్యకర్తల భారీ సమ్మేళనానికి ఇనుగుర్తి మండల కేంద్రం నుంచి సోమవారం నాడవ ప్రత్యేక వాహనాలలో మండల అధ్యక్షుడు దుంపల సందీప్ నేతృత్వంలో ఉత్సాహంగా బయలుదేరారు. సందీప్ మాట్లాడుతూ.. బీజేపీ కార్యకర్తలు బూత్ స్థాయి నుంచే ప్రత్యర్థుల కోటలు బద్దలు కొడతామంటూ నినాదాలు చేశారు. ఇనుగుర్తి గడ్డ ఎప్పుడూ జాతీయవాదానికి అండగా ఉంటుందని, స్వయంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు హాజరౌతున్న ఈ సమావేశం రాష్ట్ర రాజకీయాల్లోనే మైలురాయిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం అందజేస్తున్న పథకాలను, కేటాయిస్తున్న బడ్జెట్ ను ప్రజలకు అందజేయకుండా కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందని, ప్రజలే వాస్తవాలు గ్రహించి అప్రమత్తంగా ఉండాలన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం ప్రపంచ దేశాలతో పోటీపడ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పర్ర ప్రభాకర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు పోలేపాక వెంకటేశ్వర్లు, సీనియర్ నేత బైరపటేల్ రవి, గ్రామాల బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్చార్జిలు, యువజన నాయకులు పాల్గొన్నారు.




## మీట్యా తండాలో జీపీ భవన చిచ్చు

**పంతులు తండాలో నిర్మాణానికి మెజారిటీ ప్రజల అభ్యంతరం తీర్మానాలు శూన్యం..**

**వార్డు సభ్యులకు దక్కని సమాచారం సర్పంచ్ ఏకపక్ష నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తుల రాస్తారోకో**

ఇనుగుర్తి, జూన్ 29, ప్రభాతవార్త: ఇనుగుర్తి మండల పరిధిలోని మీట్యా తండా గ్రామ పంచాయతీలో నూతన జీపీ భవన నిర్మాణ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. ప్రజామోదం, అధికారిక తీర్మానాలు లేకుండానే సర్పంచ్ తన రాజకీయ బలంతో ఏకపక్షంగా శంకుస్థాపనకు పూనుకోవడంపై తండా వాసులు కన్నెర్రజేశారు. ఎమ్మెల్యే మురళీ నాయక్ చొరవతో మంజూరైన ఈ భవనాన్ని ఐదు తండాలకు కేంద్ర బిందువైన ప్రాంతంలో నిర్మించాల్సి ఉండగా.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ మాజీ సర్పంచ్ బానోత్ నరేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు కలిసి పెద్ద ఎత్తున రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. ఈ రాస్తారోకోలో మాజీ సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ.. సర్పంచ్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సమయసం కాదన్నారు.. జీపీ పరిధిలో మొత్తం ఐదు తండాలు ఉండగా, మెజార్టీ ఓటర్లు సుమారు 450కి పైగా ఉన్న లైన్ తండా, మర్రికుంట తండా, సీసీ రోడ్డు తండా ప్రజలను విస్మరించి.. కేవలం 200 నుంచి 300 ఓట్లు మాత్రమే ఉండి, ప్రధాన కేంద్రానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉండే పంతులు తండాలో భవనాన్ని నిర్మించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. ఎమ్మెల్యే మురళీ నాయక్ పట్ల తమకు అపారమైన గౌరవం ఉందని, అయితే సర్పంచ్ మాత్రం నాయకుల అండదండలు చూసుకుని తండాల మధ్య ఉద్దేశపూర్వకంగా చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. తాము అభివృద్ధికి ఏమాత్రం వ్యతిరేకం కాదని, ఐదు తండాలకు అనుకూలమైన సెంటర్ పాయింట్లో మాత్రమే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కనీసం ఐదుగురు వార్డు సభ్యులకు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం, గ్రామసభ తీర్మానం లేకుండానే పనులు మొదలుపెట్టడం స్థానిక అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని మండిపడ్డారు. నిబంధనలను తుంగలో తొక్కి తీసుకున్న ఈ ఏకపక్ష నిర్ణయంపై సోమవారం గ్రామస్తులు, వార్డు సభ్యులు కలిసి ఎంపీడీఓకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి అందరికీ అందుబాటులో ఉండే స్థలాన్ని ఎంపిక చేయాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో తండావాసులు, గ్రామస్తులు భుక్యా ప్రకాష్, ప్రభాకర్, బానోత్ బాలు, గుగులోత్ శీను, భుక్యా రాములు, బానోత్ వెంకన్న, గుగులోత్ సుమన్, గుగులోత్ ప్రవీణ్ తో పాటు వార్డు సభ్యులు పద్మ, దస్మా, గుగులోత్ భిక్షపతి, సురేష్, భాస్కర్ గ్రామానికి చెందిన మహిళలు, యువకులు పాల్గొన్నారు.



తొర్రూరు వార్త

## అనుమానిత ప్రాంతాల్లో రాత్రి వేళలో తనిఖీలు

**మఫ్టీలో బైక్ పై పోలీసుల స్పెషల్ డ్రైవ్**

నెల్లికుదురు జూన్ 29ప్రభాతవార్త :



జిల్లాలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు చేపడుతున్న ప్రత్యేక కార్యాచరణలో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శభరీష్ ఉత్తర్వుల మేరకు స్థానిక ఎస్ఐ చిర్ర రమేష్ బాబు పోలీస్ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి నెల్లికుదురు టౌన్ తో పాటు చుట్టు పక్కల గ్రామాలలోని నిర్మానుష్య ప్రదేశాలు, ఖాళీ మైదానాలు, చెట్ల పొదలు, పార్కులు, విద్యాసంస్థల సమీప ప్రాంతాలు, యువకులు గుమిగూడే ప్రాంతాల్లో మఫ్టీలో బైక్ పై విస్తృతంగా తనిఖీలు చేపట్టి గంజాయి వినియోగంపై ఆరా తీశారు. బహిరంగ ప్రదేశాల్లో గుమి కూడిన వారికి గాంజా గురించి ఓపెన్ డ్రింకింగ్ గురించి వివరించి రాత్రి వేళలో అనవసరంగా బయట ఉండకూడదని పోలీసులు హెచ్చరించినారు గంజాయి విక్రయదారులు, సరఫరాదారులు, వినియోగదారులపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. గంజాయి యువత భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక దురాచారమని, జిల్లాను పూర్తిగా గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని ఎస్పై తెలిపారు గంజాయి విక్రయాలు, రవాణా, నిల్వ లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు, గంజాయి అలవాటుతో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యులు జిల్లా పోలీసు హెల్ప్లైన్ 8712656999 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తి గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గాంజాయి సమాచారం ఇచ్చిన వారికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రూ.5 వేల రివార్డు ఇవ్వబడుతుంది అని తెలిపారు

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

నెల్లికుదురు జూన్ 29 ప్రభాతవార్త : విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని కాస్య తండా శివారు ధర్మగడ్డకు చెందిన భానోత్ సురేష్ (35) ఆదివారం రాత్రి తన సోదరుడు, బావమరిది ఇద్దరితో కలిసి ఇంటి స్లాబ్ పై నిద్రిస్తుండగా రాత్రి సుమారు 12 గంటలకి వర్షం మొదలయ్యిందని తను పడుకున్న ఇనుప మంచం ఎత్తుకొని ఇంటి పైనుండి కిందకు దిగుతున్న తొందరలో దారికి అడ్డంగా ఉన్న కరెంటు వైరుకు ఇనుప మంచం తగలడం వలన కరెంట్ షాక్ తగిలి సురేష్ కింద పడిపోయాడు దీనితో తీవ్రంగా గాయపడ్డాడు గమనించిన కుటుంబ సభ్యులు అప్రమత్తమై చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వ అస్పత్రి కి తరలించగా అతన్ని పరీక్షి ంచిన వైద్యులు మార్గమధ్యలోనే తను మృతి చెందాడని నిర్ధారించారు, మృతుడి భార్య బానోతు యమున పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.



## జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

గంగారం జూన్ 29,(ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నక్క సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు గంగారం మండలంలోని కోమట్ల గూడెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కమిటీ సమావేశం జనగం వీరస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసారు ఈ సమావేశంలో సైదులు పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు జరిగే నిరసన కార్యక్రమాల్లో భాగంగా వ్యవసాయ కార్మికులు, కర్షకులు గ్రామీణ పేదల్లో పాల్గొనాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005 సంవత్సరంలో యూపీ ఏవన్ ప్రభుత్వంతో పోరాడి సాధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రమేపి కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం కొరకు పోతుందని వారు విమర్శించారు. వలసలను నివారించే వ్యవసాయ కార్మికులు కూలీలు జీవిస్తున్న ప్రాంతాల్లో పని దొరకని రోజుల్లో కూలీలకు వంద రోజులు దినాలు పని కల్పించాలని చట్టంలో ఉందని గుర్తు చేశారు.ఆయనప్పటికీ దాన్ని అమలు చేయడం లేదు. వి బి జి రామ్ జి చట్టంలో 120 రోజులు పనులు కల్పిస్తామని ఒకపక్క చెబుతూ మరొకపక్క బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం



వాటా 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 నిధులను కేటాయించి పనులు కల్పించాలని విబిజి రాంజీ చట్టంలో ఉంది 2005 నుండి 2026 జూన్ వరకు 100 నిధులను కేంద్రం బరాయించినప్పటికీ అనేక కారణాలు చూపి వ్యవసాయ కూలీలను ఉపాధికి దూరం చేయడం కోసం కుట్రలు పందుతుందని వారు విమర్శించారు. కూలీలు పనులు చేసేచోట కనీస వసతులు కరువాయాయి.ఉపాధా హామీ పథకంలో క్షేత్ర సహాయకులుగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. కొలతలతో సంబంధం లేకుండా సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి బ్రహ్మాచారి, రైతు సంఘం నాయకులు కర్ర శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ సారయ్య,వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కమిటీ నాయకులు దుర్గం లక్ష్మయ్య, బోయిని ఐలయ్య,సమ్మక్క,ప్రవీణ్, కుమార్, సారక్క, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ వివరాలు అందజేసిన హుస్సేన్ నాయక్



గూడూరు, జూన్ 29, ప్రభాతవార్త

సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కోసం తిరుగుతున్న బి ఎల్ ఓలు, బిఎల్ఏ లకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ తన ఓటర్ వివరాలను అందజేశారు. మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా మండలంలోని తార్యా తండాలోని తన నివాసంలో బస చేసి ఉన్న హుస్సేన్ నాయక్ ను సోమవారం తహసిల్దార్ నాగ భవాని ఆధ్వర్యంలో ఆ ప్రాంత బిఎల్ఓ, బిఎల్ఏ కలిసి ఎ న్యూమరేషన్ పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఓటరుగా నమోదయి ఉన్న తన వివరాలను నింపి ఏ న్యూమరేషన్ పత్రాన్ని ఆయన తాసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ పై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా బిఎల్ఓలు అందజేసే ఎనుమరేషన్ పత్రాలను సమగ్రంగా నింపి వారికి అందజేయాలని సూచించారు.

## ఆ ఉపాధ్యాయుడి రూటే సపరేటు

.. వినూత్న ప్రయోగాలతో వైరల్ .. యూనిఫామ్ తో విధులకు హాజరు

గూడూరు, జూన్ 29 ప్రభాతవార్త

స్కూల్ యూనిఫామ్ ధరించి విద్యార్థుల మధ్య కూర్చొని ఉన్న ఆ పెద్దాయన కూడా విద్యార్థి అనుకుంటే మీరు తప్పులో కాలేసినట్టే... ఆయన ఆ పాఠశాలలో విధులను నిర్వహించే ఓ ఉపాధ్యాయుడు... విద్యార్థులను ఆకట్టుకునేందుకు వారికి మరింత దగ్గర అవడానికి తాను కూడా ఆ విద్యార్థుల మాదిరిగానే స్కూల్ యూనిఫామ్ రీతిలో దుస్తులు ధరించి విధులకు హాజరై తోటి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఆశ్చర్యపరుస్తున్నాడు. విద్యార్థులను, తల్లిదండ్రులను సర్కారు బడి వైపుకు తిప్పుకునేందుకు పలు వినూత్న ప్రయోగాలతో ఎప్పటికప్పుడు తన ప్రత్యేకతను చాటుకుంటున్న ఈ ఉపాధ్యాయుడు కొత్తగా మరో ప్రయోగానికి తెర లేపాడు. మండలంలోని గాజులగట్టు శివారు పాటి మీద తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్ ప్రతి విద్యా సంవత్సరంలో ఏదో ఒక ప్రయోగంతో తన ఉనికిని చాటుకుంటున్నాడు. ఈ విద్యా సంవత్సర ప్రారంభంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బడిబాట కార్యక్రమం ఆ గ్రామంలో కూడా నిర్వహించగా డప్పు కొట్టుకుంటూ ఇంటింటికి తిరిగిన గోపీనాథ్ అందరినీ ఆకట్టుకొని సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాడు . ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ తో పోలిన దుస్తులను ధరించి తన



విధులకు హాజరవుతున్నాడు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల మధ్య అంతరాలు లేకుండా అందరినీ ఒకటిగా చూపించే స్కూల్ యూనిఫామ్ రీతిలో తాను కూడా దుస్తులు ధరించి రావడం వల్ల విద్యార్థులు తనకు మరింత దగ్గరయ్యే అవకాశం ఉందని, అందుకే తాను వారానికి రెండు రోజులు ఆ దుస్తులు ధరించి విధులకు హాజరుకావాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ఏది ఏమైనా సర్కారు బడిని కాపాడుకునేందుకు ఎప్పటికప్పుడు వివిధ రూపాల్లో తన వంతు కృషి చేస్తున్న ఉపాధ్యాయుడు డాక్టర్ గోపీనాథ్ ఎంతైనా అభినందనీయుడు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గూడూరు, జూన్ 29, ప్రభాతవార్త

మండలంలోని అటవీ పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు చిరుతపులి సంచారం పై అప్రమత్తంగా ఉండాలని గూడూరు ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు కోరారు. అడవి నుండి తప్పిపోయి వచ్చిన ఒక చిరుత గూడూరు, ఖానాపురం మండలాల సరిహద్దు ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు వచ్చిన సమాచారం నేపథ్యంలో అటు చిరుతకు ఇటు ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా అటవీ సిబ్బంది అప్రమత్తమైనట్లు తెలిపారు. గూడూరు, కొత్తగూడ, ఖానాపురం మూడు రేంజ్ ల అటవీ సిబ్బంది బృందాలుగా ఏర్పడి చిరుతపులి ఆనవాళ్ళ గుర్తింపుకై ప్రయత్నించడం జరిగిందని తెలిపారు. చిరుత వల్ల ఎవరికి ఎలాంటి హాని ఉండదని, అలాగని ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. చిరుత పులి సంచారం గుర్తించిన వారు వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పశువుల, గొర్రెల కాపరులు, రైతులు ఒంటరిగా అటవీ ప్రాంతం లో తిరుగవద్దని సూచించారు.

## కట్నం వేధింపులు భరించలేక... భర్త ఇంటి ముందు భార్య నిరసన

కమలాపూర్: ప్రభాతవార్త.

ఆరేళ్ల కాపురం కన్నీటి గాథగా మారడంతో ఓ వివాహిత తన భర్త ఇంటి ముందే బైఠాయించింది. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం గుండేడు గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది.ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన శ్రీజకు, గుండేడు గ్రామానికి చెందిన డెంగు రాజుతో ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లి సమయంలో తన తల్లిదండ్రులు 12 లక్షల రూపాయల నగదు, 16 తులాల బంగారాన్ని కట్నంగా ఇచ్చారని శ్రీజ తెలిపింది. అయితే పెళ్లయిన కొన్నాళ్లకే తన జీవితంలో కష్టాలు మొదలయ్యాయని ఆమె వాపోయింది.భర్త రాజు మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, అప్పటి నుంచి తనను శారీరకంగా, మానసికంగా వేధించడం మొదలుపెట్టాడని శ్రీజ ఆరోపించింది. అంతేకాకుండా అదనపు కట్నం తీసుకురావాలని పలుమార్లు ఒత్తిడి చేసి ఇబ్బందులకు గురిచేశాడని చెప్పింది. ఇటీవల కాలంలో రాజు ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసై, అప్పుల పాలయ్యాడని, తన బంగారాన్ని సైతం తాకట్టు పెట్టి డబ్బు తీసుకెళ్లాడని ఆవేదన వ్యక్తం చేసింది. డబ్బు కోసం తనపై దాడికి కూడా దిగాడని శ్రీజ కన్నీటిపర్యంతమైంది.ఈ వేధింపులు భరించలేక తాను



పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, భర్త రాజు మాత్రం ఇంటికి రావడం లేదని, పోలీసుల విచారణకు సహకరించడం లేదని ఆమె తెలిపింది. "నాకు న్యాయం జరిగే వరకు నా పోరాటం ఆపను. భర్త ఇంటి ముందే నిరసన కొనసాగిస్తాను" అని శ్రీజ స్పష్టం చేసింది. తనకు న్యాయం చేసి, తన జీవితానికి భరోసా కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను వేడుకుంది. ఈ ఘటనతో గుండేడు గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు బాధితురాలికి మద్దతుగా నిలిచారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని, బాధితురాలికి తప్పక న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇచ్చారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన,ఎమ్మెల్యే,కెఆర్.నాగరాజు

కాజిపేట్ మండల్ జూన్29(ప్రభాతవార్త)



వర్ధన్నపేట నియోజకవర్గం 46వ డివిజన్ మడికొండకు చెందిన నల్ల.జ్యోతి గత కొంతకాలంగా అనారోగ్యంతో,బాధపడుతున్నారు.వైద్యం కోసం అవసరమైన ఆర్థిక స్తోమత లేకపోవడంతో బాధితురాలి పరిస్థితిని తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్.నాగరాజు సానుకూలంగా స్పందించి,వారి చికిత్స కోసం రూ.5 లక్షల విలువైన ఎల్.ఓ.సి పత్రాన్ని మంజూరు చేయించి, స్వయంగా బాధితురాలి నివాసానికి వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వస్కుల.నాగరాజు,మెట్టుగుట్ట దేవస్థానం ఛైర్మెన్,పైడిపాల రఘుచందర్,మాజీ ,వైస్,ఎంపీపీ,బిల్లా రవీందర్,సీనియర్ నాయకులు,బైరి.లి ంగం,శివ,నాగరాజు,దువ్వ విజయ్,డివిజన్ సీనియర్ ,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఐనవోలు నూతన ఎస్సైగా కొంక అశోక్

ఐనవోలు,(ప్రభాతవార్త

ఐనవోలు పోలీస్ స్టేషన్ నూ తన ఎస్సైగా కొంక అశోక్ సోమవారం బాధ్యతలు స్వీక రించారు.దామెర పిఎస్ లో ఎస్ఐగా విధులు నిర్వర్తించి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పని చేసి నవస్తం శ్రీనివాస్ కమాండ్ కం ట్రోల్ సెంటర్ కి బదిలీపై వెళ్లా రు.ఈ మేరకు నూతన బాధ్యజ తలు స్వీకరించిన ఎస్సైకి పో లీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపా రు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లా డారు శాంతిభద్రతల పరి రక్షణ,నేరాల నియంత్రణ మహిళలు,చిన్నారుల భద్రత కు అత్యంత ప్రాధాన్యత ఇస్తా మని తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామ ని హెచ్చరించారు.



## వన మహోత్సవంలో లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వన మహోత్సవంలో శాఖల వారీగా కేటాయించిన లక్ష ్యం మేర మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వన మహోత్సవంపై అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం జిల్లాలో నిర్వహించనున్న వన మహోత్సవంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి శాఖల వారిగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని ఆదేశించారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 25.269 లక్షల మొక్కలు నాటాలని లక్ష ్యం నిర్దేశించినట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షి ంచాలని, వివరాలను అటవీశాఖ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. మొక్కలు నాటేందుకు వీలుగా మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీల వారీగా ఖాళీ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి, జెన్కో, ఏఎంఆర్ సంస్థలు కూడా ఈ వన మహోత్సవ కార్యక్రమాల్లో భాగస్వామ్యమై మొక్కలు నాటాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### జిల్లా ప్రజావాణిలో 65 దరఖాస్తుల స్వీకరణ...



ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్జీదారుల సమస్యలను నిరక్ష ్యం చేయకుండా సకాలంలో పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తు స్వభావాన్ని ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 65 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.



వచ్చిన దరఖాస్తు లను పరిశీలించి, వాటి తదుపరి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెం ట్ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిని మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### నషా ముక్త్ భారత్ ర్యాలీ ద్వారా ప్రజలలో అవగాహన

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లాను మాదకద్రవ్యాల రహిత భూపాలపల్లిగా మార్చడమే అందరి లక్ష ్యం కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణం నుండి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నషా ముక్త్ భారత్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటైతే వారి ఉజ్వలమైన జీవితాలు పూర్తిగా నాశనమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, శారీరక, మానసిక ఉల్లాసం కోసం క్రీడల్లో విరివిగా పాల్గొనాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం అత్యంత పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పకడ్బందీగా పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో నడిచి తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లైతే పోలీసు, ఎక్సైజ్ శాఖలకు సమాచారం ఇవ్వాలని, అట్టి సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యత పాటించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేసేందుకు డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి, గుట్కా, డ్రగ్స్ నిషేధంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి మన జిల్లాలోకి మాదక ద్రవ్యాలు రవాణా జరుగకుండా లాటిష్ఠ నియంత్రణ చేయాలని సూచించారు. మత్తు పదార్థాలు విక్రయించే ద్రోహులను తరిమి కొట్టాలని అన్నారు. వ్యాపారులు డ్రగ్స్ వంటి మహమ్మారులను విక్రయిస్తే కఠిన చర్యలతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నియంత్రణపై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, మహిళా సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి, ఎసైజ్ ఈ ఎస్ కిరణ్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, మహాదేవపూర్ సీడీపీఓ ఆర్ రాధిక, ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిఐ రాజ సమ్మయ్య, ఎస్సై రబ్బాని, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో గణాంకాల పాత్ర అత్యంత కీలకం

### సీపీఓ జవహర్ లాల్‌ఘనంగా జాతీయ గణాంక దినోత్సవ వేడుకలు...

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

దేశ మరియు జిల్లా అభివృద్ధిలో గణాంకాల పాత్ర అత్యంత కీలకమని సీపీఓ జవహర్ లాల్ పేర్కొన్నారుప్రఖ్యాత గణాంక శాస్త్రవేత్త పి.సి. మహలనోబిస్ జ్ఞాపకార్థం సోమవారం సీపీఓ .కార్యాలయంలో జాతీయ గణాంక దినోత్సవ వేడుకలు నిర్వహించారు.!! ఈ సందర్భంగా సీపీఓ.జవహర్ లాల్మా ట్లాడుతూదేశ అభివృద్ధిలో పిసి మహాలనోబిస్ చేసిన విశేష సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం జూన్ 29న జాతీయ గణాంక దినోత్సవంను ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. ముఖ్యంగా 2వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ ఈ దినోత్సవానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని తెలిపారు. ఈ!!కార్యక్రమానికి ముఖ్య ప్రణాళికా అధికారి!! జవహర్ లాల్ సభాధ్యక్షత వహించగా, రిటైర్డ్ సి.పి.ఓ శామ్యూల్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు.!!దేశ మరియు జిల్లా అభివృద్ధిలో గణాంకాల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయి నుండి సేకరించే ఖచ్చితమైన మరియు వాస్తవ డేటా ప్రభుత్వ విధి, విధానాల రూపకల్పనకు, అమలుకు మరియు కొత్త ప్రణాళికల అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. జాతీయ ఆదాయం పెరుగుదలకు కూడా గణాంకాల ప్రాముఖ్యత ఎంతో ఉందని ఆయన తెలిపారు. ముఖ్య అతిథి!! శామ్యూల్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి సిబ్బంది సమయానికి రియల్ టైమ్ డేటాను సమర్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. నిర్ణీత సర్వేలను గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఉద్యోగులు మానసికంగా దృఢంగా ఉండి తమ విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. గణాంక శాఖలో పనిచేయడం తనకు గొప్ప అనుభవమని, ఈ శాఖ ఉద్యోగులందరూ తన కుటుంబ సభ్యుల్లాంట వారని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారులు!! ఎం. కిష్టయ్య, ఎం. వెంకటేశ్వర్లు, ఉప గణాంక అధికారులు కె. మహేష్, బి. బాబులాల్, సతీష్, కె. మహీనా, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.




## నగరంలో వ్యవస్థలు నిర్వీర్యం

ఎడ్యుకేషన్ కేయు జూన్ 29 ప్రభాతవార్త :



వరంగల్ మహానగరంలో మున్సిపల్ కార్పొరేషన్, ఎంజీఎం, కుడా లాంటి కీలకమైన వ్యవస్థలు నిర్వీర్యం కావడం వలన నగరానికి, ప్రజలకి నష్టం జరుగుతుందని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు సోమవారం ఒక ప్రకటనలో అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగర కార్పొరేషన్ కి గడిచిన 12 సంవత్సరాలలో పదిమంది కమీషనర్లు మారటం వలన కార్పొరేషన్ పనితీరు అద్వానంగా మారటమే కాదు కార్పొరేషన్ లో అవినీతి రాజ్యమేలుతుందని ఆరోపించారు. నగర ప్రజలు కుక్కలు, కోతులు, దోమల బెడదతో సతమతమవుతున్నా కార్పొరేషన్ చర్యలు చేపట్టడం లేదని ఆయన వాపోయారు. ఉత్తర తెలంగాణకే తలమానికమైన ఎంజీఎం లాంటి ప్రభుత్వ హాస్పటల్ కి సూపరిండెంట్ లేకపోయినా, పేదలకు వైద్యం మందులు అందకపోయినా పట్టించుకోరు, డాక్టర్లు విధులకు హాజరు కాకపోయినా హాస్పటల్లో సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నా చర్యలు చేపట్టరని ఆరోపించారు. నగర అభివృద్ధికి తోడ్పడాల్సిన కుడా లాంటి అథారిటీలో అక్రమాలు, అవినీతి, నిధుల దారి మళ్లింపు జరుగుతున్న పట్టించుకోరని, కూడా చైర్మన్ మాజీ చైర్మన్ ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకోవడంతో కుడాలో జరుగుతున్న కుంభకోణాలు బయటకి వస్తున్నా ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ పట్టించుకోకపోవడం వలన నగరం యొక్క స్థాయి మరింత దిగజారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వ్యవస్థలను పటిష్టం చేయడానికి ప్రజాసంఘాలు సామాజిక సంఘాలు ఉద్యమ బాట పట్టాలని ఆయన పిలుపునిచ్చారు. నగరంలోని వ్యవస్థలను ప్రక్షాళన చేయటానికి ప్రజా వేదిక పోరాడుతున్న మా శక్తి సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## దుబ్బపేటలో ఘనంగా హనుమాన్ విగ్రహా ప్రతిష్ట..

### భూదాత ఇప్ప మొండయ్యను సన్మానించిన ఆలయ కమిటీ...

**మల్హార్ రావు, జూన్ 29, ప్రభాతవార్త** మండలంలోని దుబ్బపేట గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మరియు గ్రామదేవతలైన శ్రీలక్ష్మి ్మ, భూలక్ష్మి ్మ, బొడ్రాయి ల ప్రతిష్ట కార్యక్రమం వేదమంత్రోచనల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. హనుమాన్ దేవాలయ నిర్మాణానికి తన సొంత భూమిని విరాళంగా ఇచ్చిన తాడిచర్ల సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య దంపతులను ఆలయ కమిటీ మరియు గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్ శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# బూత్ సమ్మేళనానికి తరలిన బీజేపీ శ్రేణులు

పరకాల జూన్ 29 (ప్రభాత వార్త ) హన్మకొండ



సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో సోమవారం జరిగే బీజేపీ ఖిబూత్ సమ్మేళనంఖి కార్యక్రమానికి పరకాల పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కాన్వాయ్‌తో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ మాట్లాడుతూ, బూత్ స్థాయి నుండే పార్టీని బలోపేతం చేయడమే ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. జాతీయ నాయకత్వం దిశానిర్దేశం చేస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం పార్టీ శ్రేణులకు నూతన ఉత్సాహాన్నిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ ప్రయాణంలో కార్యకర్తలు క్రమశిక్షణతో వ్యవహరించి, కార్యక్రమ విజయవంతానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుక్కల విజయ్ కుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, నాయకులు మార్త బిక్షపతి, మార్త రాజభద్రయ్య, మిడిదొడ్డి నరేష్, మెంతుల స్వప్న సురేష్, ముత్యాల కోమల దేవేందర్, పిట్ట కిషోర్, పావుశెట్టి సునీత, దజ్జనాధుల కిరణ్, కానుగుల గోపీనాథ్, వీర్ల సమ్మయ్య, బీరం రాజిరెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, ఉడుత చిరంజీవి, సంఘ నరేష్, బీరం రాజిరెడ్డి, బొచ్చు నరేందర్, సదా మధుకర్, సారంగ నరేష్, చిదిరిక అశోక్, తాడిశెట్టి రజినీకాంత్, ఆకుల రాజేందర్, ఆకుల రాంబాబు, ఒంటేరు వీరష్, కక్కు రాజు, గునీగంటి రఘుపతి, తడక పూర్ణ చందర్, బూర వెంకటేశ్వర్లు, దారుణ సుదర్శన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

## మున్సిపల్ కార్మికుల జీవితాలతో ఆటలా

పరకాల జూన్ 29 (ప్రభాత వార్త )




ఏళ్లుగా పరకాల మున్సిపాలిటీలో కాంట్రాక్టర్ కార్మికులు పనులు చేస్తున్నారని కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు పెంచాలని సీఐటీయూ జిల్లా జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులసమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సోమవారం పరకాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంను ముట్టడించారు. సిఐటియు జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి, ఎస్ఎఫ్ఐ నాయకులు బొచ్చు కళ్యాణ్, కార్మిక సంఘం అధ్యక్షులు మడికొండ ప్రమోద్ కుమార్ నేతృత్వంలో స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నుంచి బస్టాండ్, పోచమ్మ గుడి, అంబేద్కర్ సెంటర్ మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం శాశ్వత పనుల్లో ఉన్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ లేదా మరణించిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే చొరవ చూపాలని, లేనిపక్షంలో దశలవారీగా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన అనంతరం ఎమ్మెల్యే తరపున పట్టణ అధ్యక్షుడు ఒంటేరు శ్రావణ్ కుమార్, కౌన్సిలర్ కోయ్యడ శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు మెరుగు శ్రీశైలం లకు కార్మికులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొచ్చు ఐలయ్య, పసుల సారయ్య, చేరుకు నాగరాజ్, కోవెల సుమన్, మడికొండ వసంత, దుప్పటి తిరుమల, గుర్రం సరోజన, ఒంటెరు సరోజన, బొచ్చు సురేష్, బొచ్చు సుశీల, మల్లికాంబ, శుభకల, ఒంటేరు సాంబయ్య, పసల భద్రయ్య, జవాన్ల సుధమల్ల కిషోర్, సాంబరాజు రాజు, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ లో మేయర్ బీ జే పి టార్గెట్

..బీజేపీ బూత్ అధ్యక్షుల సమావేశంలో కేంద్రమంత్రి బండి సంజయ్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో. జూన్ 29.(ప్రభాత వార్త)

వరంగల్ లో మేయర్ గెలవడమే బీజేపీ టార్గెట్ అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. బీజేపీ మేయర్ గెలిస్తేనే ఢిల్లీ నుండి వరంగల్ కు నిధులు వస్తాయి. కాంగ్రెస్ గెలిస్తే ఇక్కడి నుండి ఢిల్లీకి మూటలు పోతాయి వరంగల్ లో వేరే పార్టీలు గెలిస్తే నిధులు దారి మళ్లుతాయి బూత్ స్థాయి కార్యకర్తలతోనే గెలుపు ఖాయం అవుతోంది బూత్ స్థాయి కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఇంటింటి తీసుకుపోవాలి బిఆర్ఎస్ పార్టీకి క్యాడెంట్స్ కరువైయ్యారు12 ఏళ్ల బిఆర్ఎస్ నేతలు దోచుకున్నారు స్మార్ట్ సిటి పైసలు ఏం చేశారు.. గ్రేటర్ ప్రజలకు చెప్పాలి. భాగ్యనగరం తరువాత వరంగల్ నగరంకు కేంద్ర ఎక్కువ నిధులు మంజూరు చేసింది. కాజిపేట వ్యాగన్ పరిశ్రమ ఇచ్చాం భద్రకాళి బండ్ సుందరీకరణ నిధులు కేంద్రం ఇచ్చింది బీజేపీ ఎయిర్ పోర్ట్ ఇచ్చిన ఘనత బిజెపి దే సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ కట్టించం 2028 లో ఎన్నికల్లో తెలంగాణ గడ్డ పై కమలం పువ్వు జెండా ఎగరడం ఖాయం అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సభ పెట్టాలంటే 5 కోట్లు ఖర్చు పెట్టాల్సిన దుస్థితి ఎదురైంది కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలమైంది రాష్ట్ర ముఖ్యమంత్రి కోసిన పైసలు లేవని అన్నది నిజం కాదా రేవంత్ రెడ్డి యాస భాషతో ప్రజలను మభ్యపెడుతున్నారు గ్రేటర్ వరంగల్ పై బిజెపి జెండా ఎగరవేసే విధంగా పని చేయాలి సంజయ్ కార్యకర్తల ల్లో ఉత్సాహం నింపారు..

# తెలంగాణలో బీ జే పి వస్తానే అమరులకు నివాళులు

.. ఉమ్మడి వరంగల్ బ్యూరో; జూన్ 29.(ప్రభాత వార్త)

అమరవీరుల త్యాగాల కోసమైన బిజెపి అధికారంలోకి రావాలని అపుడే అమరులకు నివాళులు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ సీఎం ఆఫీస్ లో కూడా బిజెపి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. అధికారులు బ్యూరోక్రాట్స్ ఎక్కడ ఇద్దరు కలిసిన వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం అనివార్యం అనే చర్చే చేస్తున్నారు. తెలంగాణలో పాలకులు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేస్తున్నారు వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపికి ఓట్లు వేసి మేయర్ సీటును ఇచ్చి ఆశీర్వదించాలి వరంగల్ గడ్డ బిజెపి అ డ్డబిజెపి పార్టీ తొలి ఎంపీ వరంగల్ గడ్డమీది నుంచే గెలుపు ప్రారంభించాం కెసిఆర్, రేవంత్ రెడ్డి ఎంత ఎగిరిపడి విమర్శలు చేసిన తెలంగాణలో ఎగిరేది బిజెపి జెండానే అని ఆయన అన్నారు. . వచ్చే ఏడాదిలో మామునూర్ ఎయిర్పోర్ట్ ప్రారంభిస్తాం, వరంగల్ కు వచ్చే తొలి విమానంలో నేను ఉంటా అని ఆయన అన్నారు. వరంగల్, కాజీపేట రైల్వే జంక్షన్ ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని కలిపే కనెక్టివిటీ సెంటర్. ఎయిర్పోర్ట్, కాజీపేట రైల్వే పరిశ్రమ పనులు పూర్తయితే దేశంలోని కంపెనీలే కాదు, విదేశీ కంపెనీలు సైతం వరంగల్ కు వస్తాయి వరంగల్ లో స్మార్ట్ సిటీ నిధులు ఇచ్చాం తెలంగాణలో పత్తి కొనుగోలు కోసం 70 వేల కొట్లు వెచ్చించాము అని ఆయన అన్నారు.

## సర్ ప్రక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు



కాజిపేట్ మండల్ జూన్29(ప్రభాతవార్త)

వర్ధన్నపేట నియోజకవర్గంలోని 46వ డివిజన్ మడికొండలో ఎస్ఐఆర్ సర్ ప్రక్రియపై ప్రతి ఓటరికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్, అధికారి, కేఆర్. నాగరాజు సోమవారం ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. బీఎల్‌వోలు వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎన్యూమరేషన్ పత్రాలను ఓటర్లకు పంపిణీ చేసి వివరాలు సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ఫారాలు అందిస్తూ ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి, ప్రతి ఓటరుకు ఈ ప్రక్రియ గురించి వివరించి అవగాహన కల్పించేందుకు తను పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వస్కుల. నాగరాజు, మెట్టుగుట్ట దేవస్థానం చైర్మెన్ పైడిపాల రఘుచందర్, పట్టణ, ఉపాధ్యక్షులు, వస్కుల. శ్రీనివాస్, 64వ డివిజన్, సీనియర్, నాయకులు, బైరి. లింగమూర్తి, శివ, నాగరాజు, ఉదయ్, పల్లెపు . అర్జున్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

రాయపర్తి ప్రభాతవార్త జూన్ 29

రాయపర్తి మండలంలోని తీర్మాలయాపల్లి కేజీబీవీ పాఠశాలను మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీనివాస్ సోమవారం సందర్శించి పాఠశాలలోని వివిధ సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న తాగునీటి సౌకర్యం, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, స్టోర్ రూమ్‌ల పరిస్థితి తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంఈఓ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు కవిత పాల్గొని పాఠశాల అవసరాలు, అభివృద్ధి పనులపై ఎంఈఓకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, హెచ్ఎం కవితతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## హలో మాదిగ, చలో ఈదుమూడి పోస్టర్ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి



జూన్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హలో మాదిగ చలో ఈదుమూడి, జులై 7న మాదిగల పుణ్య క్షేత్ర శంకుస్థాపన మహోత్సవాన్ని జయప్రదం చేయండి అని ఆల్ ఇండియా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరపు సారన్న మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ లోని పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా మాదిగల పుణ్యక్షేత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఆల్ ఇండియా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చుట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన మహోత్సవ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ గాదే యాకర్ తెలంగాణ పొల్యూషన్ అథారిటీ డైరెక్టర్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ధూపాకి సంతోష్ కుమార్ మాదిగ, పసునూరి సామెల్ మాదిగ, సింగారపు రాజేష్ మాదిగ, గొర్రె కరుణాకర్ మాదిగ, పోలేపాక కిషోరమాదిగ, పసునూరి శ్రావణ్ కుమార్ మాదిగ, దౌడు భరత్. మాదిగ, శివరాత్రి వెంకన్న, తదితరులు పాల్గొని కరపత్రాన్ని విడుదల చేసినారు.

## నేడు వరంగల్ 2 డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

జూన్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:



నేడు అనగా ది 30 06 2026 న మంగళవారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఎం రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రధానంగా ములుగు, పశ్ర, ఎటునాగారం, మంగపేట, ఖమ్మం, సూర్యాపేట, హైదరా బాద్, కరీంనగర్, నిజాంబాద్ రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు బస్సు సర్వీసులపై తమ అభిప్రాయాలను, సూచనలను ఈ క్రింది నెంబర్ 73824 25150 కి ఫోన్ ద్వారా తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ ఎం. రవిచందర్ ఒక ప్రకటనలో కోరారు.